విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

ఆదివారం 05 మే 2024

8 పేజీలు

'కోడ్'కు కమలం తూట్లు

- పోలింగ్ స్టేషన్ కు ఎదురుగానే బీజేపీ ఎన్నికల కార్యాలయం
- పట్టించుకోని ఎన్నికల అధికారులు
- పోలీసులు చెప్పినా స్పందించని ఎన్నికల అధికారులు?

పోలింగ్ స్టేషన్ ఎదురుగా బీజేపీ ఎన్నికల కార్యాలయం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బీజేపీ అడుగడుగునా ఎన్నికల కోడ్ కు తూట్లు పొడుస్తోంది. ఒక ప్రాంతంలో ప్రచారానికి అనుమతి తిసుకుని మరో ప్రాంతంలో ప్రచారం చేయడం... బాణాసంచా కాల్చడం... గోరింటాకు పేరుతో కమలం గుర్తు వేసి మహిళలను ప్రలోభ పెట్టడం వంటి చర్యలతో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూనే ఉంది. అయినా ఎన్నికల అధికారులు పట్టించుకోకపోవడంతో ఇప్పుడు ఏకంగా వన్ టౌన్ బ్రాహ్మణ వీధిలో పోలింగ్ స్టేషన్ కు ఎదురుగానే ఎన్నికల కార్యాలయం ప్రారంభించింది. బ్రాహ్మణ వీధిలోని అన్నదాన సమాజం భవనంలో పోలింగ్ స్టేషన్ నంబర్ 159 ఏర్పాటు చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్ కు 200మీటర్ల దూరంలోపు రాజకీయ పార్టీలు తమ కార్యాలయాలు ఏర్పాటు చేయకూడదు. కానీ బీజేపీ మాత్రం ఎన్నికల నిబంధనలను బేఖాతరు చేస్తూ 159వ నంబర్ పోలింగ్ స్టేషన్ కు ఎదురుగా కేవలం 15మీటర్ల లోపే దూరంలో ఓ ప్రైవేటు భవనంలో తమ ఎన్నికల కార్యాలయాన్ని శుక్రవారం హడావుడిగా ప్రారంభించారు. పోలింగ్ స్టేషన్ ఎదురుగా నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా బీజేపీ కార్యాలయం ఏర్పాటు చేయడంతో ఒక్కసారిగా స్థానికులు ఆశ్చర్యపోయారు. పోలింగ్ స్టేషన్ కు ఎదురుగా బీజేపీ కార్యాలయం ఏర్పాటుకు ఎన్నికల అధికారులు ఎలా అనుమతించారు? అసలు అనుమతి తీసుకున్నారా? అని స్థానికులు చర్చించుకుంటున్నారు. నిత్యం ఎన్నికల అధికారులు బ్రాహ్మణవీధిలో రాకపోకలు సాగిస్తుంటారు. అయినా వీరు ఎందుకు పట్టించుకోడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఎన్నికల నిబంధనలకు

మిగతా 2 లో ...

ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసే నాయకులను రానున్న ఎన్నికలలో ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ అజీజ్ పాషా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజావాణిని పార్లమెంట్‌లో వినిపించేందుకు గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. గుంటూరు నగరంలోని పాత గుంటూరులో శనివారం సాయంత్రం రోడ్ షో నిర్వహించారు. పార్క్ సెంటర్ నుంచి కట్టావారి వీధి, సోమవారి వీధి, మణి హోటల్ సెంటర్, బాలాజీ నగర్ మీదుగా యాదవ బజార్ తదితర కాలనీల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమం జరిగింది.

ప్రధాని పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన సీపీ, కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): ఈనెల 8వతేదీన విజయవాడలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో సీపీ రామకృష్ణ, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు బందోబస్తు ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు రోడ్ షోలో ఎలాంటి లోటుపాట్లు తావులేకుండా అప్రమత్తంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు తీసుకుంటూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు. బందర్‌రోడ్డులో

మిగతా 2 లో ...

కమ్యూనిస్టులతోనే మైనార్టీలకు రక్షణ

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: దేశంలో కమ్యూనిస్టులతోనే మైనార్టీలకు రక్షణ ఉంటుందని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. కాంగ్రెస్, సీపీఎం, ఆమ్‌ఆద్మీ పార్టీలు బలపర్చిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 35వ డివిజన్ పెజ్జోనిపేట మసీదు సెంటర్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో శంకర్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవటం కోసం ఇండియా కూటమి ఏర్పాటైయిందన్నారు. మణిపూర్‌లో అల్లర్లు జరిగే ఆత్మనిర్భర్ భారత్‌కు అర్థం ఏమిటి? అని ప్రశ్నించారు. వికసిత్ భారత్ అంటూనే రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ ప్రకటిస్తుందన్నారు. మోసపూరిత ప్రచారాలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడ మతకల్లోలాలు జరిగినా విజయవాడ నగరంలో శాంతియుత వాతావరణం ఉందన్నారు. ఇప్పుడు పశ్చిమ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి గెలిస్తే ప్రశాంత నగరంలో మత ఘర్షణలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల ముసుగులో రాష్ట్ర ప్రగతిని నిర్వీర్యం చేసిందన్నారు. చంద్రబాబు నాయుడు తన అవకాశవాద రాజకీయాలతో బీజేపీతో జట్టుకట్టారని

రైతులంటే చిన్న చూపా..

రైతు సంఘం నాయకులు సురేంద్ర నాథ్ బెనర్జీ-4లో..

మంగళగిరిలో సీపీఎం అభ్యర్థి విస్తృత ప్రచారం

వివరాలు 5 లో ...

యువతను మోసం చేసిన బీజేపీ, వైసీపీ పార్టీలను ఓడించండి

వివరాలు 4 లో ...

ఎన్నికల్లో ఈవీఎంల కమిషనింగ్ కీలకం

-సమస్య ఎదురైతే మాస్టర్ ట్రైనర్ల దృష్టికి తీసుకువెళ్ళండి -జిల్లా ఎన్నికల అధికారి వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు : ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడంలో ఈవీఎంల కమిషనింగ్‌కి అత్యంత ప్రధానమైన పాత్ర ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. విధులు కేటాయించబడిన అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. గుంటూరు నగరంలోని ఈవీఎంల కమిషనింగ్ సెంటర్‌లైన లాడ్జి సెంటర్‌లోని ఆంధ్ర లూథరన్ బీఈడీ కళాశాలలో

మిగతా 2 లో ...

ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శనివారం గన్నవరం విమానాశ్రయంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, ఇతర పోలీసు అధికారులు, విమానాశ్రయం భద్రత అధికారులతో ప్రధాని భద్రత ఏర్పాట్లపై చర్చించారు. ఈనెల 8వ తేదీ భారత ప్రధాని నరేంద్ర మోడీ విజయవాడ పర్యటన సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో భద్రత ఏర్పాట్లు, కాన్వాయ్, జిల్లా పరిధిలో ప్రధాని పర్యటించే రోడ్డు మార్గం జిల్లా ఎస్పీతో కలిసి పరిశీలించారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో కలెక్టర్ గన్నవరంలో సామాజిక ఆరోగ్య కేంద్రం, పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రి ఎస్పీ కలిసి సందర్శించారు. అత్యవసర పరిస్థితులలో వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు.

(మొదటి పేజీ తరువాయి)

'కోడ్'కు కమలం తూట్లు

విరుద్ధంగా బీజేపీ కార్యాలయం ఏర్పాటు గురించి ఓ పోలీసు అధికారి తెలుసుకుని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా...
ఫర్వాలేదిలే...ఎలాగూ పోలింగ్ కు 48గంటల ముందు ఆ కార్యాలయాన్ని మూసివేయిస్తాం కదా.. అని లైట్ తీసుకున్నట్లు తెలిసింది. దీంతో ఆ పోలీసు అధికారి అవాక్కయి అక్కడి నుంచి వచ్చేసినట్లు సమాచారం. దీంతో నియోజకవర్గ ఎన్నికల అధికారులు కూడా బీజేపీని పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. వెంటనే జిల్లా ఎన్నికల అధికారి స్పందించి ఎన్నికల నియమావళి ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని పశ్చిమ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసే అన్నదాన సమాజం భవనం

కమ్యూనిస్టులతోనే మైనార్టీలకు రక్షణ

విమర్శించారు. భారతీయ సంస్కృతిని కాపాడేది కమ్యూనిస్టులే అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఏమాత్రం పాల్గొనని సంఘ్ పరివార్ శక్తులకు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. పార్లమెంట్‌లో ఒక్క కమ్యూనిస్టు ప్రతినిధి వంది మంది ఇతర సభ్యులతో సమానం అన్నారు. ఈ ప్రాంతంలో కంటేపూడి సుధాకర్ క్రిస్టియన్‌గా ఉండి సాధారణ కమ్యూనిస్టు కార్యకర్తగా పని చేస్తూ ఏఐటీయూసీలో జాతీయ నాయకుడుగా ఎదిగారని గుర్తు చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ నుంచి సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జి.కోటేశ్వరరావు ఉన్నత విద్యావంతుడని, న్యాయవాదిగా పని చేస్తున్నారని అలాంటి మంచి వ్యక్తిని అసెంబ్లీకి పంపిస్తే ప్రజాసమస్యల పరిష్కారం కోసం పని చేస్తాడని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే పశ్చిమ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్య, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్‌లు, ఒన్‌టౌన్‌లో వంద పకడల ఆసుపత్రి నిర్మాణం, బస్టాండ్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 'కంకి-కొడవలి' గుర్తుపై తనకు, విజయవాడ పార్లమెంటుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లూరు భార్గవ్‌కు 'హస్తం' గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారం మసీదు సెంటర్, ఆర్‌సీఎం చర్చ్ వీధి, ఆర్‌సీఎం స్కూల్ రోడ్డు, వంగర సుందరరావు వీధి, అల్లావుద్దీన్ వీధి, పప్పులమిల్లు రోడ్డు తదితర ప్రాంతాల్లో జరిగింది. సీపీఐ 35వ డివిజన్ కార్యదర్శి పి.తాతరావు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సీపీఐ నాయకులు ఖాదర్‌ఖాన్, రామకృష్ణ, రవి, పద్మ, దుర్గమ్మ, లక్ష్మీ, జ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

వివిధ డివిజన్‌లలో ప్రచారం:

కాంగ్రెస్, సీపీఎం బలపరిచిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ పశ్చిమ నియోజకవర్గంలోని బ్రాహ్మణ వీధి, పోస్ట్ ఆఫీస్, సన్యాసి వీధి, బాగిన కనకయ్య వీధి,గురమూర్తుల వారి వీధి, సాయి వీధి, మల్లికార్జున పేట, నాలుగు పంపుల వీధి, జమ్మిశెట్టి వీధి, గుంటి వారి వీధి, తెనాలి రోడ్డు, అల్లు మురళి వీధి, సంపర రాంబాబు వీధులలో తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, నగర కమిటీ నాయకులు దోనెపూడి సూరిబాబు, సిహెచ్ రాజు, నాగేశ్వరరావు, సింగిరాజు సాంబశివరావు, 38డివిజన్ కార్యదర్శి రాచకుల శ్రీనివాసరావు, 52వ డివిజన్ కార్యదర్శి ఎస్.సోమేశ్వరరావు, 51వ డివిజన్ కార్యదర్శి ఆకుల ఏసు, స్థానిక నాయకులు మొదిలి నాగేశ్వరరావు, రాయిని గురునాథం, పత్తిపాటి రాజు, జి సుబ్బారావు,అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు. 34వ డివిజన్ పరిధిలో జరిగిన ప్రచారంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చిలూకూరి వెంకటేశ్వరరావు, 34వ డివిజన్ కార్యదర్శి కాళ్ళ చిన్నప్ప, రాయనపాడు కౌలు రైతు సంఘం నాయకులు పీఎల్. వెంకటేశ్వరావు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు కొడాలి ఆనంద్ రావు, నగర సిపిఐ సమితి సభ్యులు కొండేటి శ్రీనివాసరావు, శ్రామిక మహిళా నాయకులు ఎం. విజయ, టి.రత్నమేరీ, వజ్రమ్మ, ఈ.కృప కుమారి, వెంకటమ్మ, ఎం. దుర్గమ్మ, బేబీ నాగలక్ష్మి కాంగ్రెస్ నగర సమితి సభ్యులు కొండపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఈవీఎంల కమిషనింగ్ కీలకం

గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ కమిషనింగ్ ప్రక్రియను, ఏసీ కళాశాలలో తూర్పు నియోజకవర్గంలోని గుంటూరు పార్లమెంట్‌కు సంబంధించిన కమిషనింగ్ ప్రక్రియను శనివారం ఆయన పరిశీలించారు. గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాజ్యాలక్ష్మీ, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాద్, ఐటి నోడల్ అధికారి రఘులతో కలిసి పరిశీలించారు. తొలుత ఒక్కో ఈవీఎం కమిషనింగ్‌కు ఎంత సమయం పడుతుంది, ఎంత మంది సిబ్బంది కేటాయించింది తదితర వివరాలను రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంల కమిషనింగ్ కీలకమని, ప్రతిఒక్కరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. కమిషనింగ్ చేసిన వాటిని మాక్ పోల్ చేయాలన్నారు. కమిషనింగ్‌లో సమస్య ఎదురైనా వెంటనే టెక్నికల్ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్ల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం ఎన్నికల ముందు రోజు గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ అధికారులకు ఆంధ్ర లూథరన్ బీఈడీ కళాశాలలో, తూర్పు నియోజకవర్గ పోలింగ్ అధికారులకు ఏసీ కళాశాలలోనే ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతుందని, డిస్ట్రిబ్యూషన్‌కు సెక్టార్ అధికారుల వారిగా భాధ్యతలు కేటాయించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌ఓలు సునీల్ కుమార్, భీమరాజు, వెంకటలక్ష్మీ, గుంటూరు నగరపాలక సంస్థ ఈఈ సుందరరామి రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి జగ్గయ్యపేట నియోజకవర్గంలోని జగ్గయ్యపేట మున్సిపాలిటీ , చిలకల్లు, తక్కెళ్లపాడు, అనుమంచిపల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. విద్యుత్తు, ఫ్యాన్లు, తాగునీరు, అధిక శాతం పోలింగ్ జరిగేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగ్గయ్య పేట పట్టణం లోని జిల్లా పరిషత్ హైస్కూలు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఎలక్షన్ స్టాఫ్ శిక్షణా తరగతులను, పోస్టల్ బ్యాలట్ ప్రక్రియను పరిశీలించారు.

ప్రధాని పర్యటన బందోబస్తు పరిశీలించిన సీపీ, కలెక్టర్

పరిశర ప్రాంతాలను పరిశీలించి అధికారులను పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ రామకృష్ణ, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావులు మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా అధికారులు అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు.

Format C-1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) no. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. union of India &Anr.)

Name and Address of Candidate: Barre SreenivasaRao (Jai Bheem Srinivas)
Name Of Political Party:Telugu Rajadhikara Samiti Party
Name Of Election : AP General Elections-2024.
Name of Constituency: 12-Vijayawada Parliament Constituency
I,Barre SreenivasaRao (Jai Bheem Srinivas) ,a Candidate for the above mentioned election ,declare for public information the following detals about my Criminal Antecedents:

Sl.No	Pending Criminal cases			Details about cases on Conviction For criminal of Offences	
	Name of Court	Case No and Status of Case	Section(s) of Act Concerned and Brief description of offence(s)	NameofCourt&Date(s)ofOrder(s)	DiscriptionofOffence(s)&Punishment imposed
1	III Addl. Junior Civil Judge, Vijayawada	CrNo.629/17,Satyanaryan Puram PS&Pending	Sec417,467,420IPC & Cheating, Dishonestly	Not Applicable	Not Applicable
2	Not Known	CrNo.926/20 Bhavanipuram P.S&UI	Sec182,506IPC&155(2) CrPC&False Information, Criminal Intimidation	Not Applicable	Not Applicable
3	Not Known	CrNo.574/22, Kanchikacherla,P.S &UI	Sec447,506,r/w34IPC&Criminal Trespass & Criminal Intimidation	Not Applicable	Not Applicable

(B) Details about cases of conviction for criminal offences

Sl. No	Name of Court & date(s) of order(s)	Description of offence(s)& punishment imposed	Maximum Punishment Imposed
NIL AND HENCE NOT APPLICABLE			

Format C-1

(for candidate to publish in Newpapers, TV)

Declaration about Criminal Cases:

Name and address of candidate : **GUNDALA SAIDULU**, S/o. YELLAIAH, R/o.H.No.1-92, THUMRUKOTA (V), RENTACHINTALA (M), PALNADU DISTRICT-522 ANDHRA PRADESH STATE

Name of political party : **BAHUJAN SAMAJ PARTY**

Name of Election : **MEMBER OF LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH STATE**

Name of Constituency : **101-MACHERLA CONSTITUENCY**

I, **GUNDALA SAIDULU** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)	Pending criminal cases			
SL. No	Name of Court	Case No. and Dated	status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1)	At Hon'ble Junior Civil Judge's Court Nidamanoor	C.C. No.102 of 2018 (FIR No.142 /2016 of Haliya Police Station)	For framing of charges	Secs.498-A, 497, 324 and 506 of IPC 498-A of IPC Husband or relative of husband of a woman subjecting her to cruelty. 497 of adultery IPC-criminalized 324 of IPC-voluntarily causing hurt by dangerous weapon or means 506 of IPC-Punishment for criminal intimidation.
2)	Not Applicable (Not yet assigned CC number)	FIR.No.61/ 2024 of Macherla Town P.S.	Is under Investigation.	Secs.188, 171-H of IPC On 16-04-2024 prior to 5.00 P.M., at Bank Colony, 16th Ward Secretariat Area, Macherla Town, the candidate as BSP party leader going on his Tata magic by displaying BSP Political party flags by violating the MCC code of General Elections

(B) Details about cases of Conviction for criminal offences.

SL. No	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	**Maximum Punishment Imposed**
	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- GUNDALA SAIDULU
101-MACHERLA Legislative Assembly of Andhra Pradesh State

పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి

- నిడమర్రు ఎస్సీ కాలనీవాసుల హెచ్చరిక

విశాలాంధ్ర- కృత్తివెన్ను : 50 ఏళ్లుగా గ్రామంలో నిర్వహిస్తున్న పోలింగ్ బూత్ ను తొలగించి వేరే గ్రామంలో ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాదిరిగానే తమ గ్రామంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామని నిడమర్రు పంచాయతీ ఎస్సీ కాలనీవాసులు హెచ్చరించారు. శనివారం 'విశాలాంధ్ర' ప్రతినిధిని కలిసి తమ గోడును వెలబుచ్చుకున్నారు. గత నాలుగు నెలలుగా అధికారులు చుట్టూ తిరిగినా ఫలితం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 50 సంవత్సరాలుగా తమ గ్రామంలో నిర్వహిస్తున్న పోలింగ్ బూత్ ను ఎందుకు తొలగించారని అధికారులను ప్రశ్నిస్తున్నారు. గత నాలుగు నెలలుగా పోలింగ్ ఏర్పాటు చేయమని అందరి అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నామని వాపోయారు. రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలిసి పిర్యాదు చేసామని గ్రామస్తులు తెలిపారు. గ్రామం నుండి దాదాపు మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి ఓటు వేయాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలో ఉన్న పోలింగ్ బూత్ ను అధికారులు నిర్లక్ష్యంగా తొలగించడంతో నిరసన వ్యక్తం చేస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. ఎప్పటిలాగా తమ గ్రామంలో పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేయకపోతే ఈ ఎన్నికలను బహిష్కరిస్తామని వారు అధికారులను హెచ్చరిస్తున్నారు. పోలింగ్ బూత్ ను మార్చడంపై విశాలాంధ్ర ప్రతినిధి స్థానిక తాసిల్దార్, ఎన్నికల అధికారిని గారి జి సుందర సింగును వివరణ కోరగా తాను మండల తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టేటప్పటికే పోలింగ్ బూత్ ల ఏర్పాటు ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు సమస్యపై ఉన్న అధికారులకు నివేదించి పోలింగ్ బూత్ ను మార్చే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. అయితే సమయం లేకపోవడంతో పోలింగ్ బూత్ మార్చే అవకాశం లేదని ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు తెలియజేసినట్లు తెలిపారు. విషయాన్ని గ్రామస్తులకు వివరించినట్లు తెలిపారు. దివ్యాంగులకు ఇంటి దగ్గరే ఓటు వేసేందుకు శుక్రవారం నిర్వహించిన పోలింగ్ ను గ్రామంలో బహిష్కరించడం గమనార్హం.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ నందు 4 వ తేదీ నుండి 6 వ తేదీ వరకు ఎన్నికల విధి నిర్వహణలో పాల్గొనబోయే ఉద్యోగులు,వివిధ శాఖల వారి కోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ శనివారం ప్రారంభం అయింది. మొదటి రోజు ఉదయం 11.30 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం అయింది. ఆలస్యం అవ్వడం ఉద్యోగస్తులు ఎండ వలన పలు ఇబ్బందులు పడ్డారు. .ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను ప్రలోభ పెట్టడానికి సమీప దూరంలో క్యాంపులు ఏర్పాటు చేసుకున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర-తిరువూరు: నియోజకవర్గం ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి లాం తాంత్యా కుమారి తిరువూరులో విస్తృత ప్రచారం బాగంలో అక్కపాలెం, మునుకుల్ల, వావిలాల, రాజుగూడెం, యర్రమాడు, గ్రామాలలో సీపీఐ, సీపీఎం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఈ సారి అత్యంత మెజారిటీ మీరే గెలుస్తారు అంటూ సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు. సిపిఐ సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించాలని. ఎన్ డి ఏ కూటమి ఉమ్మడి అభ్యర్థులను ఓడించాలని బిజెపిని పాతాళానికి తొక్కేయాలంటూ సీపీఐ తిరువూరు నియోజకవర్గ ఎస్.కె నాగుల మీరు మాట్లాడుతూ బిజెపి గ్యాస ధరను పెంచి సామాన్యుడి నడ్డి విరిచారని నిత్యవసరాల వస్తువుల ధరలను పెంచి సామాన్యుడిపై తలకు మించిన భారాన్ని నెత్తిన వేసారంటూ విమర్శించారు.

ప్రకటన

నా క్లయింటు తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, పటాన్ చెరువు కృషి డిఫెన్స్ కాలనీ, ఫ్లాట్ నెం.84, డోర్ నం.1-179/9/84/KDC కాపురస్తులైన లేటు బొబ్బా సుబ్బారావు గారి కుమారుడు బొబ్బా మాధవరావు గారు నాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు గారి తాత గారైన బొబ్బా శ్రీరాములు గారు జీవితకాలములో డాక్యుమెంట్ నెంబర్స్ 2998/1934, 2999/1934, 3000/1934, 3001/1934 గల లింక్ దస్తావేజు ద్వారా పురుషోత్తపట్నం గ్రామం ఆర్.యస్.నెం.267/2 రులో యు 3-09 సెంట్స్ భూమిని మరియు నా పెద్ద తండ్రి గారైన బొబ్బా వెంకటేశ్వరరావు, నా తండ్రి గారైన బొబ్బా సుబ్బారావు గార్ల పేరున లింక్ ఉమ్మడి దస్తావేజు నెంబర్ 999/1965 దాఖలా గన్నవరం ఆర్.యస్.నెం.168/9 రులో యు 0.80 సెంట్స్ మరియు నా తండ్రి గారైన బొబ్బా సుబ్బారావు పేరున లింక్ దస్తావేజు నెంబరు 1334/72 దాఖలా గన్నవరం ఆర్.యస్.నెం.168/6 రులో యు 0.55 సెంట్స్ లింక్ దస్తావేజు మరియు మా తండ్రి గారైన బొబ్బా సుబ్బారావు ది.10-01-1995 తారీఖున దస్తావేజు నెంబర్ 2/1995 గల వీలునామాను నేను ది.01-05-2024 వ తేదీన గన్నవరం గాంధీబొమ్మ సెంటర్ ఫోటోస్టాట్ కు తీసుకురాగ పైన తెలియపరిచిన లింక్ దస్తావేజు ఒరిజినల్ ను పోగొట్టుకొటమైనది. చుట్టుప్రక్కల వారిని విచారించిన దొరకలేదు, ఎవ్వరికైనా దొరికినచో ఈ దిగువ అడ్రస్‌కు తెలియపర్చినచో తగిన పారితోషికం ఇవ్వబడును.

ప్రదేశం: గన్నవరం
తేది :04-05-2024

ఇట్లు: **సిహెచ్. అంజయ్య**
న్యాయవాది/నోటరి
గన్నవరం, సెల్: 8985670762

CHANGE OF NAME

I, **CHODIBOINA LAKSHMI NARAYANA** (Old Name), S/o. Chodiboina Rama Ranga Rao resident of D.No.30-18-10/2, Inavolu vari Street, Seetharamapuram, Vijayawada, NTR Dist - 520002, AP. I have changed my name as CHODIBOYINA LAKSHMI NARAYANA (New Name), S/o. Chodiboyina Rama Ranga Rao, Hereafter my name is known as **CHODIBOYINA LAKSHMI NARAYANA** (New Name), S/o. Chodiboyina Rama Ranga Rao.

ప్రకటన

నా క్లయింటు కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, గన్నవరం గ్రామ కాపురస్తురాలైన వడమట శేషావతారం గారి కుమార్తె వడమట చుక్కమ్మ గారు నాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు గారికి విక్రయ దస్తావేజు ద్వారా సంక్రమించిన గన్నవరం మండలం, కేసరపల్లి శివారు వెంకటనరసింహాపురం గ్రామ ఆర్.యస్.నెం.46/2 దర్మిలా సబ్ - డివిజన్ - ఆర్.యస్.నెం.46/2-A-2 రులో గల యు 0-50 సెంట్లు శేరిమెరకభూమి తాలూకు ఒరిజినల్ దస్తావేజు నా క్లయింటు పేరున ది.10-05-1989 వ తేదీన నా క్లయింటు కొడాలి వెంకటేశ్వరరావు వగైరాలు వల్ల క్రయం పొంది S.R.O. గన్నవరం లో విక్రయ దస్తావేజు నెం.1521/1989 గా రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు ది.01-05-2024 వ తేదీన గన్నవరం గాంధీబొమ్మసెంటర్ ఫోటోస్టాట్ కు తీసుకురాగ సదరు ఒరిజినల్ దస్తావేజు ను పోగొట్టుకొనటమైనది. చుట్టుప్రక్కల వారి విచారించిన దొరకలేదు ఎవ్వరికైనా దొరికిచో ఈ దిగువ అడ్రస్‌కు అందజేసినచో తగిన పారితోషికం ఇవ్వబడును.

ప్రదేశం: గన్నవరం
తేది :04-05-2024

ఇట్లు: **సిహెచ్. అంజయ్య**
న్యాయవాది/నోటరి
గన్నవరం, సెల్: 8985670762

In The Court of The Principal Junior Civil Judge at Vijayawada

I.A.121/2022 in O.S. 854/2013

Between :

Dharavatu Koti @ Koteswara Rao and Others - Petitioner/ Plaintiff

And

Guntupalli Radhayamma @ Radhamma, W/o Pitchaiah
R/o Elaprolu Village, Ibrahimpatnam Mandal, Vijayawada
- Respondant/ Defendant

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయి ఉన్నారు. మీరు కోర్టు నుండి నోటీసులు పంపినను తీసుకొనక త్రిప్పి పంపుచున్నారు. మీ హాజరు నిమిత్తము కోర్టువారు **ది. 16-05-2024 ఉదయం 10.30 ని॥** అయిఉన్నది. ఆ రోజున మీరు కానీ, మీ ప్లీడరు గారు గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : 16-05-2024
ఉదయం 10.30 ని॥లకు

S.Raja Sekhar (Kashyap), Advocate
J.D.Hospital Road Corner
Governorpet, Vijayawada-2
Ph : 2574846, Cell : 94409 45655

సజావుగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు కేటాయించబడిన అధికారులు, ఉద్యోగుల్లో ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అధికారులు, ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో సజావుగా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కేంద్రీకృత ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను శనివారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తూ పోస్టల్ బ్యాలెట్‌కు ఫారం-12 దరఖాస్తు సమర్పించిన సుమారు 23 వేల మందికిపైగా అధికారులు, సిబ్బందికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ ఎన్నికల విధులు కేటాయించబడిన సిబ్బందికి వారికి ఓటు హక్కు ఉన్న నియోజకవర్గానికి సంబంధించిన రిటర్నింగ్ అధికారి వద్ద ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఈ నెల 4, 5, 6 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో విధులు నిర్వర్తిస్తూ వారికి ఇతర జిల్లాలో ఓటు హక్కు ఉన్నట్లయితే అలాంటి వారి నుంచి ఫారం-12 తీసుకొని సంబంధిత జిల్లా ఎన్నికల అధికారుల ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను సమీకరించి స్టేడియంలో ఏర్పాటు చేసిన కేంద్రీకృత ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఓపీవోలు, ఇతర ఎన్నికల సిబ్బంది ఐజీఎం స్టేడియయిఎశ్రీ కేంద్రీకృత ఫెసిలిటేషన్ సెంటర్‌కు రానవసరం లేదని, సిబ్బంది వారి నియోజకవర్గం ఫెసిలిటేషన్ సెంటర్‌లోనే ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు.

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and up to two days before the date of poll

Format C-1

(For Candidate to publish in news Papers, TV)

Declaration about criminal cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **POTLURI RAVINDRA KUMAR,** 59-8-3/1 Potluri Venkateswara rao street, gayathri nagar, PATAMATA VJ Polytechnic, Krishna, Andhra Pradesh - 520008

Name of political party : **INDEPENDENT PARTY**

Name of Election : **GENERAL ELECTION - 2024**

Name of Constituency : **71-GANNAVARAM**

I **POTLURI RAVINDRA KUMAR** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.NO.	Name of court	Case No. and dated	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	XIIth ADDL. METROPOLITAN MAGISTRATE : GANNAVARAM	FIR NO.120/2024 Of GANNAVARAM POLICE STATION	UNDER INVESTIGATION	OFFENCE U/S 188 IPC

(B) Details about cases of conviction for criminal offences

S.NO.	Name of court & date (s) of order (s)	Description of Offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- POTLURI RAVINDRA KUMAR

71-GANNAVARAM ASSEMBLY CONSTITUENCY

రైతులంటే చిన్న చూపా..

రైతు సంఘం నాయకులు సురేంద్ర నాథ్ బెనర్జీ

విశాలాంధ్ర-చల్లపల్లి : అధికార, ప్రతిపక్ష పార్టీలు రైతులను చిన్నచూపు చూస్తున్నాయని, తమ మేనిఫెస్టోలో రైతులకు సరైన భరోసా ఇవ్వలేకపోయాయని రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ విమర్శించారు. చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో రైతులతో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీ మేనిఫెస్టోలో రైతుబంధు రూ.16 వేల నుంచి 20 వేలు మాత్రమే ప్రకటించారని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లోలాగా బోనస్ ప్రకటించకపోవడం దురదృష్టకరమన్నారు. కేరళ, తెలంగాణలో రైతులకు బోనస్‌లు ఇస్తున్నారని తద్వారా కవులు రైతుల కూడా లాభం జరుగుతుందని ఆదిశగా పార్టీలు ఆలోచించాలని సలహా ఇచ్చారు. ఎకరానికి రూ.15 వేలు పెట్టుబడి సాయంగా అందించే దిశగా ఆలోచన చేయాలన్నారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ మేనిఫెస్టోలో పోలవరం ప్రాజెక్టుపై స్పష్టమైన హామీ ఇవ్వలేదని పేర్కొన్నారు. డిసెంబర్లో వచ్చిన తుఫాన్‌లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదని, అధికారంలోకి వస్తే నష్టపరిహారం అందించి ఆదుకుంటామని స్పష్టమైన హామీ ఏ మేనిఫెస్టోలో లేదని

పేర్కొన్నారు. రైతులకు న్యాయం జరిగే విధంగా తమ పార్టీలు మేనిఫెస్టోలను తయారు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, రైతు సంఘం నాయకులు వేమూరి రత్నగిరి రావు, గోగినేని రత్తయ్య, గుత్తికొండ జ్యోతి, కొర్రపాటి ముఖర్జీ, కొల్లూరు శ్రీధర్, నక్క శ్రీనివాసరావు సిద్దా బత్తుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అతుల్‌కుమార్ మృతి రైతు లోకానికి తీరని లోటు : ముక్కమాల

విశాలాంధ్ర-గన్నవరం : ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మృతి రైతు లోకానికి తీరనిలోటని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముక్కమాల ఉమామహేశ్వరరావు అన్నారు. గన్నవరం శనివారం సీపీఐ కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో అతుల్‌కుమార్ అంజన్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అతుల్‌కుమార్ అంజన్ ఏఐఎస్ఎఫ్ లక్నో యూనివర్సిటీ ఛైర్మన్‌గా, ఎస్ఎఫ్‌కు ఉత్తరప్రదేశ్ ప్రధాన కార్యదర్శిగా, ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా, ఆల్‌ఇండియా కిసాన్‌సభ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులుగా అనేక దశాబ్దాలు భారత కమ్యూనిస్టు పార్టీకి సేవలందించిన మహనీయుడని కొనియాడారు. పెద్ది వెంకటరత్నం మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలుకు కేంద్ర ప్రభుత్వంపై అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఆయన మృతి రైతు లోకానికి తీరని లోటని అన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్ది వాసుదేవరావు, కాట్రగడ్డ రామచంద్ర జోషి, మచినేని సాంబశివరావు జోషి, కట్టవరపు విజయరావు, నూతక్కి మోహనరావు, నందమూరి బాబూరావు, తాటి శివరామ కృష్ణ, కట్టవరపు మోహనరావు, నందం భశ్వేసరరావు, తదితరులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అతుల్ కుమార్ అంజన్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-తిరువూరు: స్వామినాథన్ కమిటీలో ప్రధాన భూమిక నిర్వహించి జాతీయ రైతు నేతగా భారత దేశ రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి రైతుల సమస్యల పరిష్కారంలో పోరాటాలు చేసిన యోధుడు అమరజీవి అతుల్ కుమార్‌అంజన్‌కు ఘనంగా నివాళులు అర్పిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య తెలిపారు. సుంకర వీరభద్రరావు భవన్‌లో తిరువూరు పట్టణ కమిటీ సమావేశంలో శనివారం ఆయనకు కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా నియోజకవర్గ కార్యదర్శి తూము కృష్ణయ్య, తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె.నాగుల్ మీరా, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, రైతు సంఘ నాయకులు ఉన్నం సాంబశివరావు, సింహాద్రి వనమాలి, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.కే. మీరా (కార్పెంటర్), ఎస్.కే.సుభాని, సంతాపాన్ని వ్యక్తం చేశారు.

మహిళా దళం ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు గెలుపు కోసం మహిళా దళం ముమ్మర ప్రచారం చేస్తోంది. శనివారం విజయవాడ 41వ డివిజన్‌లోని కబేళా సెంటర్, రోటరీ నగర్, శ్రీనిధి కాలనీ, బ్రమ్మయ్య కాలనీ, భగత్‌సింగ్ నగర్ కొండ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి కంకి-కొడవలికి గుర్తు పై ఓట్లు వేయాలని కోరుతున్నారు. సీపీఐ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా మహిళా దళం నాయకురాలు మాట్లాడుతూ మతోన్మాదాన్ని పెంచిపోషిస్తున్న బీజేపీ, దానికి మద్దతిస్తున్న పార్టీలను ఓడించాలన్నారు. ఇండియా కూటమి తరపున సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావును గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తారని వివరించారు. కంకి-కొడవలి గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య నగర నాయకులు ఓర్సు భారతి, పంచదర్లా దుర్గాంబ, తమ్మిన దుర్గ, డీ.సీతారామ్మ, డీ.రవణమ్మ, మూలి ఇందిరా, ఎన్.భాగ్యలక్ష్మీ,అండిమాని నాగమణి, కొట్టు విజయలక్ష్మీ, పీ.తావుడమ్మ, వెలంగాని రాణి, అనసూయ, రాజ్యలక్ష్మీ, సావిత్రి, భవనసుందరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే నీతివంతమైన పాలన : అబ్దుల్ మతిన్

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఎన్నికలు మతద్వేష,అహంకారులకు నీతివంతమైన పరిపాలకుల మధ్య జరుగుతుందని సీపీఐ, సీపీఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ మతిన్ పేర్కొన్నారు. శనివారం నగరంలో రెండు ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వేయాలని ప్రజలను కోరుతూ వాడవాడలా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా మతిన్

మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వల్ల ఈ దేశం మత ద్వేషాలతో విద్వేషాలకు లోనై ప్రజలు గొడవలు పడుతున్నారని, బిజెపి ఉన్న రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యం అపహస్యం అవుతుంది అని అలాగే ఈ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వల్ల సామాన్యుడు బతకలేని పరిస్థితి వచ్చేసాడని నేడు నిత్యవసర వస్తువులు ఆకాశానికి అంటీ పెట్రోల్ డీజిల్ కరెంటు చార్జీలతోపాటు ముందు రేట్లు పెరగడంతో సామాన్యుడు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, మోదుమూడి అరుణకుమారి, ఓడుగు రత్నకుమారి, సిపిఎం నాయకులు కొడాలి శర్మ, సిహెచ్ రాజేష్, బూర సుబ్రహ్మణ్యం, ఈడే రామారావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి స్థానిక వి కె వి ఎన్ బి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను శనివారం కలెక్టర్ డికె బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన అధికారులతో మాట్లాడుతూ పార్లమెంటు, అసెంబ్లీలకు వేరువేరుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలని, సంబంధిత ఫారాలు,

బ్యాలెట్లు ఉంచే కవర్లపై బ్యాలెట్ నెంబర్లు కరెక్ట్‌గా వేయాలన్నారు. పోలైన ఓట్లు ఇన్ వ్యాలీడ్ కాకుండా ఉద్యోగులకు జాగ్రత్తలు తెలపాలని సూచించారు. జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు కలిగి ఉన్నవారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు 6వ తేదీ జిల్లా కేంద్రం మచిలీపట్నంలో పాండురంగ మున్సిపల్ హైస్కూల్లో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ పి.పద్మావతి, సహాయ టర్నింగ్ అధికారి, తాసిల్దార్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

యువతను మోసం చేసిన బీజేపీ, వైసీపీ పార్టీలను ఓడించండి

విశాలాంధ్ర-విజయవాడ: నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందాయని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నగర కార్యదర్శి లంకా గోవింద రాజులు విమర్శించారు. ఏఐవైఎఫ్ 65వ అవిర్భావ దినోత్సవ సందర్భంగా విజయవాడ హనుమాన్‌పేటలోని దాసరి నాగభూషణరావు భవన్ వద్ద పతాకావిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోవింద రాజులు మాట్లాడుతూ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్లధనాన్ని వెలికితీసి ప్రతి ఒక్కరు ఎకౌంట్లో పదిహేను లక్షల రూపాయలు జమ చేస్తామని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగాన్ని కల్పించకపోగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు దారాదత్తం చేస్తూ ఉన్న ఉద్యోగులను బలి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి లంకే సాయి, నగర సహాయ కార్యదర్శులు నందుకుర్తి వెంకటేశ్వర్లు, సింగంశెట్టి మోహన్ ప్రసాద్, నగర ఉపాధ్యక్షులు శ్రీరం రవికుమార్, కే కార్తీక్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ నగరం కమ్యూనిస్టుల హయాంలోనే అభివృద్ధి

సీపీఎం సెంట్రల్ నియోజకవర్గం అభ్యర్థి చిగురుపాటి బాబురావు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ నగరం కమ్యూనిస్టుల హయాం లోనే అభివృద్ధి జరిగిందే తప్పా ఇతర పార్టీల హాయాంలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని, ప్రస్తుతం జరగుతున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే నగరాన్ని ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించి, అభివృద్ధికి బాటలు వేస్తామని సిపిఎం నాయకులు ఇండియా కూటమి సెంట్రల్ నియోజకవర్గం అభ్యర్థి చిగురుపాటి బాబురావు హామీ ఇచ్చారు. శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్లో బాబురావుతో మీట్ ది ప్రెస్ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కంచల జయరాజ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ నగర ప్రజల అవసరాలను మెరుగుపరిచి, నగరాభివృద్ధిని కాపాడుకోవడానికి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్,విజయవాడ ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు,ఏపీయూడబ్ల్యూజే అర్బన్ యూనిట్ అధ్యక్షులు చావా రవి,సామ్నా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి,ఐజేయు నాయకులు ఎస్కే బాబు తదితరులు పాల్గొన్నారు.

తనను గెలిపిస్తే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా....

విజయవాడ తూర్పు వైసీపీ అభ్యర్థి దేవినేని అవినాష్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : పది సంవత్సరాలు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసిన గద్దె రామ్మోహన్‌రావు ఒక అసమర్ధ ఎమ్మెల్యేగా మిగిలారని తూర్పు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ ఆరోపించారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన మీట్‌దిప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కృష్ణలంక రిటైనింగ్ వాల్‌ని వైసీపీ ప్రభుత్వం నిర్మిస్తే తాము నిర్మించామని గద్దె వీడియోలు పంపించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అవినీతితోగాని, బెట్టింగ్‌లతో గాని అవినాష్‌కు ఎటువంటి సంబంధం లేకపోవడంతో ఏదో రకంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు. ఆయన బెట్టింగులు,ఇతర అనధికార పనులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి వ్యక్తిని వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడిరచాలని కోరారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కంచల జయరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, విజయవాడ అధ్యక్షులు చావా రవి, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.రమణారెడ్డి, ఐజేయూ సభ్యులు షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అతుల్ కుమార్ అంజన్‌కు నివాళి

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకాని, వెనిగండ్ల గ్రామాలలో సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పెదకాకానిలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ అధ్యక్షత వహించగా వెనిగండ్లలో గ్రామ సీపీఐ కార్యదర్శి అధ్యక్షత వహించారు. బాపట్ల జిల్లా సింగరకొండ, సీపీఐ గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ తుది శ్వాస వరకు రైతు సమస్యలపై పోరాడిన వ్యక్తి అన్నారు. ఆయన ఆల్ ఇండియా కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి, సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులుగా ఉన్నారన్నారు. అతుల్ కుమార్ అంజన్ స్వామినాథన్ కమిటీ సభ్యులుగా గాను ఎంపీగా పనిచేశారన్నారు. వారు లేని లోటు రైతాంగానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి జేబీ శ్రీధర్, గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి విటల్ రెడ్డి, గౌస్, సీహెచ్ విజయలక్ష్మి, ప్రియాంక, ఆర్.బాబూరావు, బి.వీరయ్య, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రైతు ఉద్యమ నేత అతుల్‌కుమార్ అంజన్‌కు నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : సీపీఐ జాతీయ కార్యదర్శి, అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఆయన మృతికి సంతాపంగా మంగళగిరి నగరంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, రైతు సంఘం నియోజకవర్గ నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 20 ఏళ్ల వయసులో అంజన్ నేషనల్ కాలేజీ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికై విద్యార్థుల సమస్యలు వినిపించడంలో ప్రసిద్ధి చెందిన వ్యక్తి అన్నారు. ఆయన తన యూనివర్సిటీ రోజుల్లో భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారని తెలిపారు. ఆయన మరణం దేశంలో రైతు ఉద్యమానికి తీరనిలోటని వారు అన్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ నియోజకవర్గ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, చిన్ని సత్యనారాయణ, జాలాది జాన్ బాబు, మరియదాసు, రమణమ్మ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పదేళ్లలో కుంటుపడిన తూర్పు అభివృద్ధి

- ఇండియా కూటమి తూర్పు అభ్యర్థి మస్తాన్‌వలి

విశాలాంధ్ర-గుంటూరు : గత పదేళ్ల కాలంలో గుంటూరు తూర్పు నియోజక వర్గంలో అభివృద్ధి కుంటుపడిందని ఇండియా కూటమి తూర్పు నియోజక వర్గ అభ్యర్థి షేక్ మస్తాన్‌వలి అన్నారు. గుంటూరులోని అలీ నగర్‌లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మస్తాన్‌వలి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసిన వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫా నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో క్రిస్టియన్ పెరల్ గ్రౌండ్స్‌ను ప్రతి సంవత్సరం ఆధునీకరం చేవారని తెలిపారు. కానీ స్థానిక ఎమ్మెల్యే ఇవేమి పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమావ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకో వాలంటే పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి గెలుపు రాష్ట్రాభివృద్ధికి పిలుపు

విశాలాంధ్ర-నరసరావుపేట : రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఎన్డీఏ కూటమి నరసరావుపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిశీలకులు మన్నవ మోహన కృష్ణ ఆధ్వర్యంలో క్లస్టర్ సమావేశం నిర్వహించారు. గతంలో రాష్ట్రం అభివృద్ధిలో దేశంతో పోటీ పడేది. జగన్ రెడ్డి వచ్చాక అభివృద్ధి పోయి అరాచకం వైపు దివాలా తీసాడన్నారు. మళ్లీ రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేల్పుల సింహాద్రి యాదవ్, కపిలవాయి విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-పెదకూరపాడు : నియోజకవర్గ పరిధిలోని అచ్చంపేటలో శనివారం తెలుగు దేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిరు వ్యాపారస్తుల దగ్గరికి వెళ్లి కూటమి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ నెల 13వ తేదీన జరుగునున్న సార్వత్రిక ఎన్నికలలో నరసరావుపేట ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు, పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ మీ పవిత్రమైన ఓటు ముద్రను సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, బత్తుల శ్రీనివాసరావు, జనసేన, బీజేపీ నాయకులు లక్ష్మాచారి, వెంగళ్ రెడ్డి, శెట్టి రామకృష్ణ, సరిపుడి కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి శంకరరావు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని గారపాడు గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు ఎన్నికల ప్రచారం ప్రారంభిం చారు. లైబ్రరీ సెంటర్‌లో ప్రజలకు అభివాదం చేస్తూ తన ప్రచారం ముందుకు సాగింది. గత నాలుగున్నర సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి సంక్షేమాలను చూసి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి శివాజీ, మాజీ క్రోసూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, వైసీపీ కన్వీనర్ మస్తాన్ షరీఫ్, అనిల్ కుమార్, బి.హనుమంతరావు, బి.రాజేంద్రబాబు, సర్పంచ్ గణేష్, మాధవరావు, కొండమీద వెంకటేశ్వ రరావు పాల్గొన్నారు.

మంగళగిరిలో సీపీఎం విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-మంగళగిరి : పేదల సమస్యల కోసం నిరంతర పనిచేసే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని సీపీఎం మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్న శివశంకరరావు అన్నారు. శనివారం మంగళగిరి పట్టణంలోని పార్క్ రోడ్, అంబేద్కర్ సెంటర్, దేవస్థానం రోడ్డు, రెండవ వార్డు, కంటే వారి వీధి, శివాలయం వెనుక వీధి, పానకాల స్వామి మెట్ల రోడ్డు, ఘాట్ రోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రి, ఇందిరానగర్, ఇప్పటం రోడ్డు, ఆంజనేయ కాలనీ, వీవర్స్ కాలనీ, కప్పురావు కాలనీలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇండియా బ్లాక్ వేదిక తరఫున పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్‌కు పోటీ చేస్తున్న సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ రోడ్ షో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జొన్న మాట్లాడుతూ పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం, ఇళ్ల పట్టాల కోసం పోరాటం చేసింది కమ్యూనిస్టు పార్టీలేనని అన్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేసింది కమ్యూనిస్టు పార్టీలేనన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. మౌలిక సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూని స్టులను గెలిపించాలని కోరారు. ప్రజలపై భారాలు వేసే పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సీపీఎం సీనియర్ నాయకులు జేవీ రాఘవులు, ఎస్ఎస్ చెంగయ్య, వై.కమలాకర్, ఎం. చలపతిరావు, కె.ఏడుకొండలు, పి.బాలకృష్ణ, గోలి దుర్గాప్రసాద్, ఈ.విజయలక్ష్మి, కాటమరాజు, బి.స్వామి నాథ్, ఎస్.కోటేశ్వరరావు, షేక్ ఖాసీం వలి, ఏ.నికల్సన్, యశ్వంత్, ఎం.కిరణ్, నవిత, షేక్ కాసిం, ఎస్.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయం

విశాలాంధ్ర-నరసరావుపేట : త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అత్యధిక మెజార్టీతో గెలుపొందని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని, నరసరావుపేటలో తాను హ్యాట్రిక్ విజయం సాధిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 20వ వార్డు పరిధి పెద్ద చెరువులో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డికి వార్డులోని ప్రజలు హారతులు, పూలమాలలతో స్వాగతం పలికారు.

పార్టీ మారినా సీట్లు మారని కౌన్సిలర్లు

- తాగునీటి సమస్యపై ప్రత్యేక సమావేశం
- వరుసగా రెండు సమావేశాలు నిర్వహించని వైనం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఉత్కంఠ భరిత వాతావరణంలో మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు, వైసీపీలో కొనసాగిన సంక్షోభం కారణంగా గత మూడు నెలల నుంచి మున్సిపల్ సమావేశాలు నిర్వహించలేదు. వరుసగా మూడో సారి కూడా సమావేశాలు నిర్వహించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయన్న నేపథ్య ంలో సింగిల్ పాయింట్ ఎజెండా తాగునీటి సమస్యపై సమీక్ష అన్న అంశంపై సమావేశం ఏర్పాటు చేశారు.

ప్రత్యేక అనుమతితో సమావేశం : సమావేశం ప్రారంభం కాగానే మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అనుమతితో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవింద రావు లేచి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమావేశాల నిర్వహణకు జిల్లా కలెక్టర్ అనుమతి అవసరమని తెలిపారు. అయితే చిలకలూరిపేట మున్సిపాలిటీలో వరుసగా రెండు నెలల పాటు సమావేశాలు నిర్వహించ లేని కారణంగా ఈ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సభ్యులు తాగునీటి సమస్యలపై మాత్రమే స్పందించాలని, ఇతర రాజకీయ ఉపన్యాసాలు, తావివ్వరాదని సూచించారు.

వేసవిలో తాగునీటి సమస్యను అధిగమించాం : ఈ ఏడాది వేసవిలో పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు లేకుండా చెరువులను నింపామని, ఇవి వచ్చే ఆగస్టు మొదటి వారం వరకు పట్టణ ప్రజల దాహార్తిని తీరుస్తాయని, అనంతరం సాగర్ జలాలు విడదల య్యే అవకాశం ఉందని తెలిపారు. సభ్యులు అడిగిన పలు సమస్యలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఆ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలు అని అధికారులు సమస్యల నుంచి తప్పించుకోవడం కుదరదని, గతం నుంచి గణపవరం శివప్రియ నగర్ వద్ద పట్టణానికి చెందిన మురుగు ముంచెత్తుతుందని విమర్శించారు. దీని మీద చర్యలు ఎందుకు తీసుకోరని ప్రశ్నించారు. వెంటనే పట్టణ మురుగు నుంచి గణపవరం ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు.

పార్టీ మారిన సీట్లు మారని కౌన్సిలర్లు : ఇటీవల కొంతమంది అధికార వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. మున్సిపల్ సమావేశంలో మాత్రం పార్టీ మారినా పాత సంప్రదాయం ప్రకారం వైసీపీ కౌన్సిలర్ల సీట్లలోనే ఆశీనులయ్యారు. టీడీపీ వైపు సీట్లు తక్కువగా ఉన్నాయని, అందువల్ల ఇటువైపు కూర్చో వాల్సి వచ్చిందని కొంతమంది వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

ప్రత్యేక హోదా కోసం కాంగ్రెస్‌ని గెలిపించండి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సంక్షేమ పథకాల ప్రచారంతో శనివారం సత్తెనపల్లి కొత్తపేట, మున్సిపల్ ఆఫీస్ ఏరియా, నాగన్న గుంట, 22, 23, 24, వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా చుక్కా చంద్రపాల్ మాట్లాడుతూ ఈ దేశ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొక్క చిన్న గురు మాట్లాడుతూ ఈ దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్కే ఓటేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముప్పాళ్ళ మండల కార్యదర్శి కోట ఆనంద్ సిద్దిల మోహన్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జెట్టి శేఖర్, బజయ్య మస్తాన్వలి సుభాని 50 మంది మహిళా కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

సెన్స్ శిక్షణ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర - వినుకొండ : డాక్టర్ లక్ష్మయ్య ఐఐటి మెడికల్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీ భ్రమరా టౌన్షిప్ జెనిత్ సిటిలో శుక్రవారం సైన్స్ శిక్షణా తరగతులను స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు డాక్టర్ పారా వెంకటలక్ష్మయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొదటి రోజు శరీరంలో నీటి శాతం తెలిపే విధానం, సర్క్యూట్స్ అండ్ సౌండ్స్ గురించి విద్యార్థులు ప్రయోగాలు చేసారు. వారం రోజులు పాటు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని 9,10 తరగతి పాస్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ రవి, డాక్టర్ పంకజ్, విశ్రాంత ఉపాధ్యాయులు బి.రవికుమార్ పాల్గొన్నారు.

నలుగురు ఎన్‌సీసీ విద్యార్థులకు నేషనల్ మెరిట్ స్కాలర్షిప్

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి, కొత్తపేట, శ్రీరావి సాంబయ్య మున్సిపల్ బాయ్స్ హైస్కూల్ ఎన్‌సీసీ విద్యార్థులకు నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ వచ్చిందని పాఠశాల ప్రధానోపాధ్యాయని షేక్ మౌలాలి తెలిపారు. ప్రతి సంవత్సరం క్యాడేట్ వెల్ఫేర్ సొసైటి వారు ఇచ్చే ఎన్‌సీసీ స్కాలర్షిప్ అవార్డులను తమ పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులకు రావడం ఆనందంగా ఉందన్నారు. హేమలత, బుజ్జి, వెంకట సాయి ఫణీంద్ర, వశిష్టలకు ఆరువేలు, ప్రైజ్ చెక్కులను 22వ ఆంధ్ర బెటాలియన్ సుబేదార్ మేజర్ మనోజ్‌కుమార్ శనివారం బహూకరించారని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీవీ గెలుపు దళిత ఆదివాసీల అభివృద్ధికి మలుపు

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్ర జనం పార్టీ అధ్యక్షులు కంభం ఆనంద్ కుమార్ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడిన జనం పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన ఎన్డీఏ కోటను గెలుపు కోసం జనం పార్టీ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం వినుకొండలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ రద్దు చేసి సబ్సిడీ రుణాలను నిర్వీర్యం చేసి వేలకోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళిత ఆదివాసుల ఎస్సీ, ఎస్టీ 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన అతిపెద్ద దళిత ద్రోహి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని జనం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద కుమార్ విమర్శించారు. పిల్లి రాంబాబు, బండి అమర్, పాల్గొన్నారు.

8న సీతారాం ఏచూరి తాడేపల్లి రాక

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇండియా కూటమి బలపరిచిన వామపక్ష అభ్యర్థులైన జొన్న శివశంకరరావు, జంగాల అజయ్ కుమార్‌ల విజయాన్ని కాంక్షిస్తూ ఈ నెల 8వ తేదీ బుధవారం సాయంత్రం 5 గంటలకు తాడేపల్లి నెహ్రూ బొమ్మ సెంటర్‌లో బహిరంగ సభ జరుగుతుందని, ఈ సభలో సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి పాల్గొంటారని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు. శనివారం సాయంత్రం పట్టణంలోని మేకా అమరారెడ్డి భవన్‌లో జరిగిన పార్టీ పట్టణ విస్తృత సమావేశం గాదె సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రామారావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీజేపీకి ఎదురు గాలి వీస్తుందని, అందుకే ముస్లిం వ్యతిరేకత రెచ్చ గొడుతుం దని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నేతాజీ, పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కొట్టె కరుణాకరరావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన **దువ్వూరి ఏసురాజు గారి కుమారుడు దువ్వూరి జాన్ వంశీ** కొనుగోలు చేసి నల్లపాడు సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ అయినటువంటి దస్తావేజు **నెంబర్ 7864/2024, తేదీ 28-3-2024** ద్వారా సంక్రమించినది. నా కుటుంబ ఖర్చుల అవసరాల నిమిత్తం నేను విక్రయించుటకు సిద్ధపడినాను. మా లాయర్ ద్వారా బహిరంగ ప్రకటన ఇవ్వటమైనది.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా గుంటూరు సబ్. డివిజన్, ప్రస్తుతం కొరిటిపాడు ఇలాకా గోరంట్ల గ్రామ పంచాయితీ, ప్రస్తుతం గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన కురిటిపాడు గ్రామ డి నెం. **107రు మింజుమలె య.0.50 సెంట్లలో** నాకు హక్కు గల 261.77చ.గ ఖాళీ నివేశన **స్థలమునకు హద్దులు :**

తూర్పు : 30 అడుగులు వెడల్పు గల రోడ్డు
దక్షిణం : గద్దె వీరమ్మ గారి ఆస్తి హద్దు
పడమర : ఉడతా శేషయ్య గారి ఆస్తి హద్దు
ఉత్తరం : మాదాసు రామచంద్రరావు గారి ఆస్తి హద్దు. పై ఆస్తిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు ఉంటే, ఆస్తి హక్కుదారుడినై ఉన్న నన్ను గాని మా లాయర్ గారిని గాని సంప్రదించగలరు.

కె.ఏ.విల్సన్, న్యాయవాది,
గుంటూరు, సెల్ నెం : 9440752001.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **KODALI SRI VENKATESWARA RAO (NANI)**, S/o (Late) Kodali Arjuna Rao, aged 52 years, resident at D. No: 10/154-D4, 2nd Lane, Rajendra Nagar, GUDIVADA- 521301, Krishna District, Andhra Pradesh.

Name of political party: **Yuvajana Sramika Rythu Congress Party.**

Name of Election : Andhra Pradesh Legislative Assembly.

Name of Constituency : 72 –Gudivada.

I **KODALI SRI VENKATESWARA RAO (NANI),** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) . Pending Criminal Cases.

Sl. No.	Name of the court	Case No. and Dated	Status of the case	Sections of Acts concerned and brief description of offence(s)
1	Criminal Appeal No CRLA/133/2012 XI Additional District Judge, Gudivada	91/2005 Mudinepalli PS, Mudinepalli	Appeal Pending against the order of the Honble Judicial 1st class Magistrate court , kaikuluru.	152,353,426 of IPC Public Duty obstruction
2	CC No. 44/2018 (Additional district Judge Vijayawada (Special Court for elected MLA's and MP's)	191/2016 Suryaraopet Police Station, Vijayawada	Case is disposed on acquittal on 11-07-2023	143,291,341,188 R/W 149, 32 of IPC Unlawful Assembly
3	CC No: 46/2018 (Additional district Judge Vijayawada (Special Court for elected MLA's and MP's)	172/2016 Governerpet Police Station Vijayawada	Case is disposed on acquittal on 23-05-2023	143, 290, 188,341 R/W 34 of IPC Unlawful Assembly
4	CC No: 27/2018 (Addi tional district Judge Vijayawada (Special Court for elected MLA's and MP's)	473/2015 Krishnalanka Police Station Vijayawada	Case is disposed on acquittal on 17-03-2024	341, 188, 290 of IPC Wrongfully restrain of free flow of traffic, Then disobeying of lawful orders promulgated by the police officer causing public nuisance
5	CC No: 2/2022 (Additional district Judge Vijayawada (Special Court for elected MLA's and MP's)	215/2018 1 Town Police Station Gudivada	Case is disposed on acquittal on 04-01-2024	143, 147, 353 R/W 149 of IPC Unlawful Assembly

(B) Detials about cases of conviction for criminal offences

Sl. No	Name of Court &date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum PunishmentImposed
1	Hon'ble First Class Judicial Magistrate Court, Kaikaluru	Public Duty Obstruction (Sec. 152,353,426 of IPC)Sentenced to RI for a period of One Year and fine of Rs.1,000/- U/s 353 and Rs.1,000/- U/s 426 (Sentenced stayed by Appellate Court)	RI for a period of 1 Year U/S 353 of IPC and fine of Rs. 1,000/- for U/s 353 and 1,000/- - fine for U/s 426 (Appeal Pending with 11th district Judge Court, Gudivada

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

మత్తుపదార్థాలు స్వాధీనం

విశాలాంధ్ర-మంగళగిరి : పక్కా సమాచారంతో తాడేపల్లి బైపాస్ రోడ్ వద్ద రూ.5.50 లక్షల విలువైన 88 గ్రాముల మెత్త అనే మత్తు పదార్థం పట్టుకున్నట్లు సెబ్ అధికారులు తెలియజేశారు. బెంగళూరులో కొనుగోలు చేసి విజయవాడ గుంటూరు హైవేపై మత్తు పదార్థాన్ని విక్రయిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు వారు వెల్లడించారు. మంగళగిరి సెబ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుంటూరు జిల్లా సెబ్ అడిషనల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు వివరాలను మీడియాకు తెలిపారు. ఈ దాడుల్లో మంగళగిరి ఎస్ఈబీ సీఐ లక్ష్మిప్రసన్న, ఎస్సై రాజేంద్ర, సిబ్బంది పి.పద్మజా, శ్రీను, నాగరాజు, నరసింహారావు, రమేష్, రజనీ తదితరులు పాల్గొన్నారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన సెబ్ హెడ్ ఆఫీసు సిబ్బంది, మంగళగిరి సెబ్ సిబ్బందిని ఆయన అభినందించారు.

టీడీపీని వీడి వైసీపీలోకి చేరిక

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ నియోజకవర్గంలోని వినుకొండ మండలం పెద్దకంచర్ల గ్రామ టీడీపీ పార్టీకి చెందిన 20 కుటుంబాలు వైసీపీలోకి చేరారు. వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నేటి నుంచి వైసీపీపార్టీ కుటుంబ సభ్యులుగా మీకు పార్టీలో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని వారు తెలిపారు.

చలివేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు : పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ ద్వారా చల్లని మంచినీటి చలివేంద్రాలు కెనరా బ్యాంకు రీజినల్ ఆఫీస్ జేకేసీ కళాశాల రోడ్డు, కెనరా బ్యాంకు ఏసీ కళాశాల సాంబశివ రావు పేట వద్ద ఏర్పాటు చేశారు. మండు వేసవిని దృష్టిలో ఉంచుకుని, ఈ వేసవి కాలమంతా ప్రజల దాహార్తిని తీర్చేట్టుగా ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.రవి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ యు.రామమోహన్ ప్రజలకు మంచినీరు, మజ్జిగ అందించారు.

వలంటీర్ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-సత్తెనపల్లి : రాజుపాలెం మండలం కొండమోడుగ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్ గడిబోయిన లక్ష్మి శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ మంత్రి వర్యులు సత్తెనపల్లి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి హృదయ పూర్వకంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు రేవల్లి ఎల్లయ్య, జక్కా మస్తాన్ రావు, మల్లేశ్వరరావు, చేపూరి శ్రీనివాస రావులు శనివారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. టీడీపీ నాయకులు జక్కా కొండలు, కటకం రాంమోహనరావు, బొజ్జా నరసింహారావు, సూరె కృష్ణ, జనసేన నాయకులు రుద్రాల రవి, బీజేపీ నాయకులు వెలిదండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నర్సరావుపేట ఎంపీ కార్యాలయానికి వెళ్ళి లావు శ్రీకృష్ణదేవ రాయలను కలిశారు. వైసీపీని వీడిన వారికి ఆయన మెడలో టీడీపీ కండవాలు వేసి సాదరంగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి అవసరమని భావించి వైసీపీ వీడి టీడీపీలోకి చేరామని వారు తెలిపారు.

నేటి యువత టిప్పు సుల్తాన్‌లోని దేశభక్తిని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : నేటి యువత టిప్పు సుల్తాన్‌లోని దేశభక్తిని అలవర్చుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీ కోరారు. బ్రిటీష్ వారితో పోరాడుతూ రణరంగంలోనే కన్నుమూసిన గొప్ప పోరాట యోధుడు టీప్పు సుల్తాన్ అని కొనియాడారు. శనివారం ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖాజావలి ఆద్వర్యంలో ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నజీర్ అహ్మద్ రచించిన మైసూర్ పులి టీప్పు సుల్తాన్ పుస్తక ఆంగ్ల అనువాదాన్ని తాడిశేట్టి మురళీ ఆవిష్కరించారు. ఆయన సైన్యంలోని సైన్యాధిపతులుగా ఎక్కువ మంది హిందువులే ఉండేవారని, ముస్లింగా ఐదు పూటలా నమాజ్ పాటిస్తూ అదే విధంగా ఇతర మతస్తులను సమానంగా గౌరవించేవారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎస్ఎం భాష, షేక్ షాకీర్, షేక్ యాసిన్, టిడిపి సీనియర్ నాయకులు పాలపర్తి రాము పాల్గొన్నారు.

సుచరిత ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తాడికొండ : ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా వైసీపీ తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి మేకతోటి సుచరిత శనివారం మోతడక, నిడుముక్కల గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రోడ్ షో కొనసాగించారు. ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మోతడక, నిడుముక్కలలో సుచరితకు బ్రహ్మారథం పట్టారు. వైసీపీ అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు తమ గెలుపుకు నాంది పలుకుతాయని సుచరిత తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కోరుతుందన్నారు. పలు చోట్ల పార్టీ మండల అధ్యక్షులు బి.వెంకటేశ్వర్ రెడ్డి, తాళ్ల శివ నాగరాజు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్‌వీఆర్ అధ్యాపకురాలికి డాక్టరేట్

విశాలాంధ్ర-గుంటూరు : ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కాలేజిలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పీఎస్ సుభాషిణి పెదలంకకి జేఎన్‌టీయూ డాక్టరేట్ ప్రదానం చేసింది. సుభాషిణి 'స్పీకర్ రికగ్నిషన్ యూజింగ్ మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్స్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఆమెకు ఆర్‌వీఆర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.సత్యసాయి రామ్ గైడ్‌గా వ్యవహరించారు. సుభాషిణికి కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యం

విశాలాంధ్ర-తాడికొండ : బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా ఆంధ్ర రాష్ట్ర సమితి పని చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు తెలిపారు. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పటాన్ భాష, తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి మెండం మరియదాసు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం నిడుముక్కల, తాడికొండలో రోడ్ షో ర్యాలీ, ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడారు. బహుజనులు ఓటు బ్యాంకుగా ఉండాలా అంటూ నిలదీశారు. పేదలను ఆదుకోవటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాజధానిపై రెండు పార్టీలు దొంగ నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK FARZANA** (Old Name), W/o. **Shaik Abubakar**, Resident of Door No.19-7-506, 2nd Lane, Sangadigunta, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name as **SHAIK KHADIRUN** (New Name) W/o. **Shaik Abubakar**. Hereafter my name is known as **SHAIK KHADIRUN** (New Name) W/o. **Shaik Abubakar**.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **KESINENI SRINIVAS (NANI), 48-16-11/3B, Mahanadu Road, Autonagar, Vijayawada-7**

Name of political party : **Yuvajana Sramika Rythu Congress party**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTIONS - 2024**

*Name of Constituency : **12-VIJAYAWADA PARLIAMENTARY CONSTITUENCY**

I **KESINENI SRINIVAS (NANI)** (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal cases

SL No.	Name of the Court	Case No. and date	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	**High Court of Andhra Pradesh, Amravathi**	**FIR 20/2020 of Krishna Lanka PS. Dated 10/1/2020**	**Stay orders by Hon. High Court of AP Vide I.A. No 1/2020, CRLP No. 643/2020, 644/2020, 645/2020 dated 5/2/2020, 18/2/2020 and 24/6/2020 and Interim Order dated 7/10/2020. Interim Orders shall remain in force until further orders.**	**Sec 353, 143, 341, 188 r/w Sec 149 of IPC. Unlawful assembly, deter public servant's discharge of duty, disobedience to Order duly promulgated by public servant at the CAR HQ gate during capital city agitation.**

(B) Details about cases of conviction for criminal offences

SI. No.	Name of Court & Date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
1	**Nil**	**Not applicable**	**Not applicable**

జొన్నకు స్వాగతం

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రత్యేక హోదా, విభజన హామీ చట్టాలు అమలు చేయాలని, మూడు రాజధానులకు వ్యతిరేకంగా, అమరావతినే రాజధానిగా కొనసాగించాలంటూ, రాజధానికి నిధులు కేటాయించా లంటూ, రాజధానిలో అభివృద్ధి పనులు ప్రారంభించాలంటూ, రైతులకు పెండింగ్ కౌలు చెల్లించాలంటూ, పేదలకు రాజధాని సామాజిక పెన్షన్ నెల నెల సక్రమంగా ఇవ్వాలంటూ జరిగిన ఆందోళనలలో ముందు పీటిన కమ్యూనిస్టులు నిలిచారని సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, ఎమ్మెల్యే అభ్యర్థి జొన్న శివశంకరరావు అన్నారు. మంగళగిరిలో శనివారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురక్షిత సమాజాన్ని, సురక్షిత జీవితాన్ని, సురక్షిత భవిష్యత్తుని అందించేందుకు కృషి చేస్తున్న ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారానే దిగజారిన దేశ ప్రతిష్టను తిరిగి పునరుద్ధరించుకోగలమన్నారు. గుంటూరు పార్లమెంటు నుంచి ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్‌ను మంగళగిరి అసెంబ్లీకి సీపీఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న జొన్న శివశంకరరావు అనే నన్ను గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్ షోలో మంగళగిరి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జానుబాబు, కార్యదర్శి ఎం.రవి, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.భాగ్యరాజు వల్లభాపురం, ఎర్రబాలెం సీపీఎం గ్రామ కార్యదర్శి అత్తలూరు వీర వెంకయ్య, నరసింహారావు, ఎస్.రామరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నేటి నుండి జరగనున్న పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు సత్తెనపల్లి నియోజకవర్గానికి సంబంధించి స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఐదున పీ.ఓ, ఏపిఓలు గజిటెడ్, నాన్ గజిటెడ్, వీఆర్వో, వీఆర్ఏ విద్యాశాఖ వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొననున్నారు ఆరున పోలీసు, అగ్నిమాపక, అటవీ శాఖ, ఎన్‌సీసీ, ఇలా ఏకరూప దుస్తులు (యూనిఫామ్) ఉద్యోగులన్నారు. ఏడున వివిధశాఖల్లో డ్రైవర్లు, ఎలక్ట్రిషన్సు, క్లీనర్స్, సాంకేతిక విభాగానికి చెందిన సిబ్బంది తదితరులు పాల్గొననున్నారు అదేవిధంగా ఎనిమిదోవ తేదీన 85 సంవత్సరాలు వయస్సు పై పడిన వృద్ధులు, తోమ్మిదిన దివ్యాంగుల ఇంటి వద్దకే సిబ్బంది వెళ్లి ఓటు వేయించేందుకు మొబైల్ వాహనాలను సిద్ధం చేశారు. ఐదు నుంచి తొమ్మిది వరకు వివిధ శాఖల వారీగా జరుగుతున్న బ్యాలెట్ ఎన్నికల్లో ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇప్పటికే ఎన్నికలను విధుల్లో పాల్గొన నున్న అధికారులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు అంగన్వాడీలకు తమ డ్యూటీ పాసుల ద్వారా ఓటు వేసే సౌలభ్యాన్ని ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది రానున్న మే 13 ఎన్నికలకు ఆరంభం నేటి నుండి జరగనున్నది.

ఆంధ్రాలో సినీ పరిశ్రమ అభివృద్ధే మా లక్ష్యం

విశాలాంధ్ర- తెనాలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సినీపరిశ్రమ అభివృద్ధి మాత్రమే తమ ముందున్న లక్ష్యమని దర్శకుల దినోత్సవంలో పాల్గొన్న ఏపీ దర్శకులు గళమెత్తారు. రత్నాఫార్చున్ కళ్యాణమండపంలో శనివారం సినిమా దర్శకుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మా-ఏపీ నిర్వహించిన ఈ వేడుకల్లో పలువురు దర్శకులు పాల్గొని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మా-ఏపీ వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దాసరి నారాయణరావు స్మారక పురస్కారం జాతీయ అవార్డు గ్రహీత సి.ఉమామహేశ్వరరావుకు అందజేశారు. 40 సినిమాలకు దర్శకత్వం వహించిన దర్శకుడు భరత్ పారేపల్లికి డా.కొత్తమాసు శ్యామ్‌సుందర్ దాసరి పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రీష్మ శ్రీ భరతనాట్య ప్రదర్శన చేయగా, మానసిక వైద్యులు డాక్టర్ ఐనంపూడి శరత్‌బాబు దర్శక దినోత్సవ ప్రత్యేక గీతాన్ని ఆలపించారు. కార్య క్రమంలో దర్శకుడు రత్నాకర్, మిలటరీ ప్రసాద్, శ్రీకాంత్, వెంకీరావణ్ పాల్గొన్నారు.

వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణంలోని శనివారం వైసీపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. వైఎస్సార్ సిపి తెనాలి నియోజకవర్గ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ వార్డులలో ఇంటింటికి తిరిగి తమ ఓటును ఫ్యాను గుర్తుపైన వేసి గెలిపించవలసిందిగా కోరారు. ప్రధాన కూడలిలలో గ్రూపు సమావేశాలు నిర్వహించి వైసీపీ మానిఫెస్టో వివరించారు. కార్యక్రమంలో తెనాలి చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. తెనాలి మండల గ్రామాలు కొలకలూరు, నందివెలుగు, ఖాజీపేట తదితర గ్రామాల్లో అన్నాబత్తుని పుష్ప, కుమారులు విస్తృత ప్రచారం చేశారు.

అధికారులు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ సిబ్బంది ఉదాసీనతను వదిలి ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి అన్నారు. శనివారం స్థానిక నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాల్లో నరసరావుపేట నియోజకవర్గ ఎన్నికల సిబ్బంది పీఓలు, ఏపీవోలు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఉన్న కొన్ని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని, సాయుధ బలగాలను కూడా ఉంచడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ స్టేషన్లలో ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు ముందస్తుగా ఎవరికి తెలపాలనే విషయమై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈవీఎంలలో సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత సెక్టోరల్ ఆఫీసర్లకు తెలియజేయాలని, అదేవిధంగా లా అండ్ ఆర్డర్ విషయమై ఉదసీనతను వదిలి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీసు సిబ్బందికి, వారిపైన అడిషనల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రెస్పాన్స్ టీంలు ఉంటాయని వారికి తెలియజేసే విధంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికలు నిర్వహించాలన్నారు. పోలింగ్ ఏజెంట్లు భయభ్రాంతులను చేయడం వారిని తీసుకొనిపోవడం వంటి కార్యక్రమాలు జరిగినప్పుడు పోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి తదనగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సరోజ, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్ షోలో నారా బ్రాహ్మణికి బ్రహ్మరథం

విశాలాంధ్ర-మంగళగిరి : ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి పట్టణంలో నిర్వహించిన రోడ్ షోలో నారా బ్రాహ్మణికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూల వర్షం కురిపించారు. విక్టరీ సింబల్ చూపిస్తూ జై లోకేషన్న అంటూ నినాదాలు చేశారు. వైష్ణవి ఫంక్షన్ హాల్ నుంచి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వరకూ సాగిన ఈ రోడ్ షోలో భారీగా ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ మంగళగిరి వస్తే సొంతింటికి వచ్చినట్టు ఉంటుంది.

స్థానికులతో మాటామంతీ: రోడ్ షో అనంతరం స్థానికులతో బ్రాహ్మణి మాట్లాడారు. ఉపాధి ఎలా ఉంది అంటూ పలువురు చిరు వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. మంగళగిరి వాసుల కోసం లోకేష్ 29 పథకాలు అందిస్తున్నారని, అందరూ వాటిని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం చిన్న బండి దగ్గర టిఫెన్ చేశారు.

తాడేపల్లిలో వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో జగనన్న కోసం సిద్ధం! కార్యక్రమాన్ని నిర్వహించి సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు దీనిలో భాగంగా ఎన్టీఆర్ కాలనీ 3వ వార్డులో సచివాలయ కన్వీనర్లు దాసరి కుమారి, ఇసుకపల్లి అనిల్, బూత్ కన్వీనర్ కట్ట గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, గుంటూరు జిల్లా జేసీఎస్ కన్వీనర్ ఈదులుమూడి డేవిడ్ రాజు, తాడేపల్లి పట్టణ జేసీఎస్ కన్వీనర్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి పాల్గొని జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన సంక్షేమాల మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్యని గెలిపించు కుంటామని, అలాగే గుంటూరు పార్లమెంట్ కిలారి వెంకట రోశయ్యకి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, గరుగు శ్రీనివాసరెడ్డి, మేకా మాధవి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటనలకు అనుమతి తీసుకోవాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందు రోజు ప్రచురించే రాజకీయ ప్రకటనలకు ఎంసీఎంసీ అనుమతి పొందాలని ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ సూచించారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఎంసీఎంసీ కమిటీ ముందస్తు అనుమతి లేకుండా పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందు రోజు ప్రింట్ మీడియాలో ఎలాంటి రాజకీయ ప్రకటనలను ప్రచురించకూడదన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గతంలో పలు సందర్భాల్లో ప్రింట్ మీడియాలో అభ్యంతరకరమైన, తప్పుదారి పట్టించే ప్రకటనలు ప్రచురితమయ్యాయన్నారు. వీటివల్ల ప్రభావితమయ్యే అభ్యర్థులు, పార్టీలకు అటువంటి సందర్భాలలో వివరణ/ఖండన అందించే సమయం కూడా ఉండనందున ఎన్నికల చివరి దశలో ఇటువంటి ప్రకటనలు మొత్తం ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే అవకాశం ఉన్నట్లు ఎలక్షన్ కమీషన్ గుర్తించిందన్నారు. అటువంటి ఉదంతాలు పునరావృతం కాకుండా, ఎన్నికల సందర్భంగా ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే లేదా ద్వేషపూరిత ప్రకటనల కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ఎలక్షన్ కమీషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను, దానికి వీలు కల్పించే అన్ని ఇతర అధికారాలను ఉపయోగించుకుని తగు చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగా రాజకీయ ప్రకటనలలోని విషయాలు రాష్ట్ర/జిల్లా స్థాయిలో ఎంసీఎంసీ కమిటీ వారి నుంచి ముందస్తుగా ధృవీకరించబడినట్లయితే తప్ప, ఏ రాజకీయ పార్టీ లేదా అభ్యర్థి లేదా మరే ఇతర సంస్థ లేదా వ్యక్తి పోలింగ్ రోజున, పోలింగ్‌కు ఒక రోజు ముందు ప్రింట్ మీడియాలో ఎలాంటి ప్రకటనను ప్రచురించకూడదని స్పష్టం చేశారు. రాజకీయ ప్రకటనలకు సంబంధించి దరఖాస్తును ప్రచురణ రోజుకు కనీసం 3 రోజులు ముందుగా ఉంటుందన్నారు. వార్తాపత్రిక ప్రకటనల ముందస్తు ధృవీకరణ ప్రక్రియను సులభతరం చేయడానికి, జిల్లా స్థాయిలో ఎంసీఎంసీ కమిటీలను అప్రమత్తం చేయటం జరిగిందని, రాజకీయపార్టీలు, అభ్యర్థులు, ఇతర సంస్థల నుంచి అందినటువంటి ప్రకటనలన్నింటినీ కమిటీలు త్వరితగతిన పరిశీలించి, ముందస్తుగా ధృవీకరిస్తాయని తెలిపారు. జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, వార్తాపత్రికలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రాజకీయ ప్రకటనల విషయంలో ఎలక్షన్ కమీషన్‌కు సహకరించాలని కోరారు.

నేడు పొన్నూరులో వారాహి యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదకాకాని : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదివారం ఉదయం 9 గంటలకు పొన్నూరులో జరిగే వారాహి యాత్రను ఎన్డీఏ కూటమి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మండల కాపు సంఘం నాయకులు గొట్టిముక్కల పూర్ణ కోరారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొన్నూరులో పవన్ కళ్యాణ్ రాక సందర్భంగా ఏర్పాటుచేసిన హెలిపాడ్ స్థలాన్ని జేసీబీలతో తొక్కించటం హేయమైన చర్య అని అన్నారు. ఇలాంటి నీచ సంస్కృతికి పాల్పడకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, బండారురాము, పాల్గొన్నారు.

మరింత మేలు చేసేందుకు ఆశీర్వదించండి

విశాలాంధ్ర-రెంటచింతల : ప్రభుత్వ విప్, వైసీపీ మాచర్ల నియోజకవర్గ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మండలంలోని మల్లవరం, మంచికల్లు గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పీఆర్కేకు గ్రామాల్లో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథంపట్టారు. మల్లవరం గ్రామంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఆ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓట్లువేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శొంఠిరెడ్డి నర్సిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, బుగ్గల సైదా, పొట్లపాటి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి ఎఐఆర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల ప్రసంగాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఈ నెల 13 వ తేదీన జరిగే లోక్‌సభ, శాసనసభ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల కమిషను వారి ఆదేశాల మేరకు సోమవారం నుంచి బుధవారం వరకు ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుంచి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల ప్రసంగాలు ప్రసారం అవుతాయని ఆకాశవాణి విజయవాడ కేంద్రం కార్యక్రమ విభాగాధిపతి బి.వెంకటేశ్వర్లు శనివారం తెలియజేశారు. ఈ నెల 6 వ తేదీ నుంచి 8 తేదీ వరకు ఉదయం పది గంటలకు మరల సాయంత్రం ఐదు గంటలకు ప్రసారం అవుతాయని తెలిపారు. సోమవారం ఉదయం వైఎస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం, సాయంత్రం వైఎస్సార్ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, మంగళవారం ఉదయం వైఎస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం, సాయంత్రం సిపిఐ(ఎం), కాంగ్రెస్ పార్టీ, బుధవారం ఉదయం తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్, సాయంత్రం బహుజన సమాజ్ వాద్ పార్టీ, తెలుగుదేశం పార్టీ ప్రతినిధుల ప్రసంగాలు ప్రసారం అవుతాయని వివరించారు. భారత ఎన్నికల కమిషను ఆంధ్రప్రదేశ్ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 53 నిమిషాలు, తెలుగు దేశం పార్టీకి 48 నిమిషాలు, బిజెపి కి 15 నిమిషాలు, కాంగ్రెస్ పార్టీకి 10 నిమిషాలు, బిఎస్పీ కి 5 నిమిషాలు, సిపిఐ (ఎం) కి 5 నిమిషాలు చొప్పున కేటాయించారు. ఈ ప్రసంగాలు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు ప్రసారం చేస్తాయన్నారు. ఇవి కాకుండా పదో తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2:30 గంటలకు తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల ప్రతినిధుల ప్రసంగాలు పది నిమిషాలు చొప్పున దేశంలోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు ప్రసారం చేస్తాయని కార్యక్రమ విభాగాధిపతి పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల ప్రసంగాల ప్రసారంలో ఎలాంటి అవరోధాలు కలుగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలియజేశారు.

అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలు ముమ్మరం

విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో పలు ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. కొద్దిరోజుల క్రితమే మహాకూటమి ద్వారా బరిలో నిలిచిన టీడీపీ విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని), తిరువూరు అసెంబ్లీ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావుతో కలసి విస్సన్నపేట మండలంలో రోడ్‌షో ద్వారా ప్రచారం నిర్వహించారు. వైసీపీ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని), అసెంబ్లీ అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్‌తో కలసి శనివారం రాత్రి మండలంలో రోడ్‌షో ద్వారా ప్రచారం నిర్వహించనున్నారు. బీఎస్పీ తిరువూరు నియోజకవర్గ అభ్యర్థి లక్కిపోగు వందనకుమార్ తమ పార్టీ నేతలు కార్యకర్తలతో కలసి మండల వ్యాప్తంగా తమ ప్రచార కార్యక్రమాన్ని రోడ్‌షో, ప్రధాన సెంటర్లలో సభల ద్వారా విస్తృతం చేశారు. కాంగ్రెస్, వామపక్షాల ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి వల్లూరి భార్గవ్, అసెంబ్లీ అభ్యర్థి లాము తాంతియా కుమారితో కలసి విస్సన్నపేట మండలంలో ఈనెల 7వ తేదీన రోడ్‌షో నిర్వహించనున్నట్లు కాంగ్రెస్‌పార్టీ నేతలు తెలిపారు.

హెచ్‌ఎస్‌జి ఆంధ్రప్రదేశ్ నూతన కమీషనర్‌గా దోర్వాసుల రామ గంగాధర్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : హిందుస్థాన్ స్కౌట్ & గైడ్స్ (హెచ్‌ఎస్‌జి) ఆంధ్రప్రదేశ్ నూతన కమీషనర్‌గా దోర్వాసుల రామ గంగాధర్‌ను నియమించినట్లు తన కార్యాలయానికి ఆదేశాలు వచ్చాయని హెచ్‌ఎస్‌జి హెడ్ క్వాటర్ మాణికొండ శ్రీధర్ తెలిపారు.శనివారం వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీధర్‌ను పరిచయం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన కమీషనర్‌గా తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు కృతజ్ఞత తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో హిందూస్థాన్ స్కౌట్& గైడ్స్ అన్ని స్కూళ్ళలో ప్రవేశపెట్టి తద్వారా విద్యార్థులు పిపి భవిష్యత్ కార్యాచరణలో భాగంగా దేశభక్తి, స్నేహశీలత, మంచి పౌరులుగా తీర్చిదిద్ది వారి ఈఎస్‌హెచ్ మంచి భవిష్యత్తుకు బాటలు వేస్తామన్నారు. అలాగే చదువుకున్న యువతి,యువకులు స్వచ్ఛందంగా హిందుస్థాన్ స్కౌట్& గైడ్స్‌లో చేరి దేశ సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.అనంతరం ఆయనను పలువురు అభినందించారు.

పింఛనుదారులకు నగదు పంపిణీ చేసిన అధికారులు

విశాలాంధ్ర-కూచిపూడి : పలు కారణాలతో బ్యాంకు ఖాతాలు పనిచేయని పింఛనుదారులకు శనివారం సచివాలయ అధికారులు వారికి నగదు పంపిణీ చేశారు. మొవ్వ మండలంలో అలా జమ పడని లబ్ధిదారులు 40 మంది ఉన్నారని ఎంపీడీవో జి.చంద్రశేఖర రావు పేర్కొన్నారు. వారందరికీ ఆయా సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారని వెల్లడించారు. మొవ్వ మండలంలోని 16 సచివాలయాలలో 8,788 మందికి పింఛన్లు మంజూరవగా దానిలో 2,605 మంది వృద్ధులకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక రోగులకు ఇండ్ల వద్ద పంపిణీ చేశారు. మిగిలిన వారికి డిఆర్డిఏ అధికారులు బ్యాంకు ఖాతాలలో జమ చేశారు

గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో
ఉపాధి నైపుణ్య శిక్షణ అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర - గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు లోని స్థానిక వి.వి. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సస్ కళాశాల మరియు సి.ఐస్.సి అకాడమి, విశాఖపట్నం పరస్పర ఉపాధి నైపుణ్య శిక్షణ అవగాహన ఒప్పం దం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎస్‌సి అకాడమి సలహాదారు వై.రామోహనరావుతో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎ. లక్ష్మణరావు అవగాహన పత్రాలను పంచుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా సిఎస్ సి ఆకాడమి వారు కళాశాల విద్యార్థులకు కొన్ని కోర్సులకు ఉచిత శిక్షణ ఆన్లైన్‌లో ఇవ్వడంతో పాటు,ఉపాధి నైపుణ్యాలు,పారిశ్రామిక వ్యవస్థాపకత పై శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావుతో పాటు ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ప్రతినిధి వి.ఎల్. వినోద్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ షేక్.ఆమీనా బీ, డాక్టర్ పి.రవీష, డాక్టర్.టి. ప్రశాంతి, డాక్టర్. బి.మోహన్ గాంధీ, డాక్టర్ టి. బాలకృష్ణ, బి.సత్యశ్రీ, టి.శ్రావణి, డాక్టర్ ఎ.సాయి ధాత్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం మనుగడకు కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

విశాలాంధ్ర-కంచికచర్ల : ప్రజాస్వామ్యం మనుగడ సాధించాలంటే కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా వజ్రయ్య అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శనివారం కంచికచర్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందా వజ్రయ్య, విజయవాడ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లూరి భార్గవ్ ఇరువురు కంచికచర్ల పురవీధులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా వజ్రయ్య మాట్లాడుతూ భవిష్యత్తు మారాలంటే పాలన మారాలని తెలియజేస్తు ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోలో వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సూదుల పూర్ణ, కొఠారు రవిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో
ఎస్‌కెపివివి హిందూ హై స్కూల్ విద్యార్థులకు పతకాలు

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్: ఈ నెల 3,4 తేదీల్లో చిత్తూరు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా మైదానంలో ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్-17 రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా రెజ్లర్స్ అనేక పతకాలు సాధించారు. బాలుర విభాగంలో విజయవాడ ఎస్‌కెపివివి హిందూ హై స్కూల్‌కు చెందిన ఎస్. రోహిత్ కుమార్ బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు.అలాగే ఎస్.జై విజయ్ కుమార్ రజిత పతకం, నున్న జిల్లా పరిషత్ హై స్కూల్‌కు చెందిన డి. రామ్‌చంద్ ఈశ్వర్, టి. శ్యామ్, వై.జిక్రిరెడ్డిలు కాంస్య పతకాలు సాధించారు.బాలికల విభాగంలో డి. శరణ్య, ఎస్.కె. సదా రాఖ లు రజిత పతకాలు బి.పుష్ప, వి.గీతశ్రీ, డి.భవాని లు కాంస్య పతకాలు సాధించారు. జట్టు కోచ్‌గా జి. భార్గవ్ సాయి గణేష్ వ్యవహరించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించడం పట్ల హిందూ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, నున్న హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వి.భూపాల్ రెడ్డిలు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఎల్వీపీఈఐలో కంటి క్యాన్సర్‌కు అరుదైన చికిత్స

విశాలాంధ్ర-విజయవాడ: తమ ఆసుపత్రిలో కంటి క్యాన్సర్‌నకు అరుదైన చికిత్సను విజయవంతంగా చేసినట్టు నగరంలోని కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్ హెడ్ ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్వీపీఈఐ) ఓక్యులర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ అనసూయ గంగూలీ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ రెటినోబ్లాస్టోమా కంటి క్యాన్సర్‌తో బాధపడుతున్న 4 ఏళ్ల బాలికకు మొట్టమొదటి సారిగా ఇంట్రా-ఆర్టీరియల్ కెమోథెరపీ (ఐఏసీ) చికిత్సను అత్యంత విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ చికిత్స కోసం ఆ బాలికకు 12 ఇంట్రావీనస్ కెమోథెరపీలను పూర్తి చేసినప్పటికీ, ఒక కంటిలో కణితి పునరావృతం కావటం వలన ఐఏసీ నిర్వర్తించాలని నిర్ణయించామన్నారు. ఈ ఐఏసీ రెటినోబ్లాస్టోమా చికిత్స కోసం ప్రత్యేకంగా ప్రభావవంతమైన సమర్థవంతమైన క్యాన్సర్ రహిత ఔషధాలను నేరుగా కంటిలోనికి పంపిస్తుందన్నారు. ఈ చికిత్స విధానం పాశ్చాత్య దేశాలలో ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ, మన దేశంలో పరిమితమైన మౌలిక సదుపాయాలూ ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా ఉన్నాయన్నారు. ఈ ఇబ్బందులను అధిగమించి ఎల్వీపీఈఐలో ఈ చికిత్స విధానంను తగిన వనరులు అత్యంత నైపుణ్యతతో దిగ్విజయంగా పూర్తిచేసామన్నారు. తమ ఇన్స్టిట్యూట్లో రెటినోబ్లాస్టోమా రోగుల కోసం అధునాతన చికిత్సా పద్ధతులు ఉన్నాయన్నారు. ఈ సంక్లిష్టమైన చికిత్స విజయవంతం చేయటంలో డా.లక్ష్మి ప్రసన్న.కె, డా.వీణా అక్కినేని, డా. శ్రీదేవి.వి సీనియర్ ఎనస్టీషియన్ ఎంతో సహకరించారన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధి కోసమే జగనన్న కృషి

జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక

విశాలాంధ్ర-బంటుమిల్లి : నిరుపేదల గురించి ఆలోచన చేసి వారి ఆర్థికాభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసే వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఒక్కరేనని కృష్ణాజిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు ఉప్పాల హారిక అన్నారు. మండల పరిధిలోని సాతులూరు గ్రామపంచాయితీ పరిధిలో శనివారం వైఎస్సార్ సిపి పెడన నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ఉప్పాల రాము సతీమణి జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక ఎన్నికల ప్రచారన్ని నిర్వహిస్తూ గడపగడపకు వెళ్ళి ఓట్లను అభ్యర్ధించారు. ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూ గత ఎన్నికలలో మ్యానిఫెస్టో ప్రకటించినా అమలు చేయని ఘనుడు చంద్రబాబు అని దుయ్యబట్టారు. అమలు కాని హామీలు ఇస్తున్న టిడిపి, జనసేన, బీజేపీ నాయకుల మాటలు నమ్మవద్దని సుచించారు. జగనన్నను మరల ముఖ్యమంత్రిని చేసి అమలవుతున్న సంక్షేమ పథకాలను కొనసాగించుకునేలా మనమందరం

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన సింహాద్రి చంద్రశేఖరరావు, ఉప్పల రాముల ఓటు గుర్తులైన ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చోడవరపు రాధాకృష్ణ, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

అమరావతి ఉద్యమం ఆపే ప్రసక్తే లేదు

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి రాజధాని అమరావతి నిర్మాణం చేపట్టే వరకు ఉద్యమం ఆపే ప్రసక్తే లేదని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య, అమరావతి మహిళా రైతు జెఎసి నాయకురాలు రాయపాటి శైలజ తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాలకోటయ్య మాట్లాడుతూ ప్రజా రాజధాని అమరావతి గొంతుపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విధించిన మూడు రాజధానుల కత్తి వేలాడుతూనే ఉందని, తాను మళ్లీ అధికారంలోకి వస్తే విశాఖ రాజధాని అంటూ మేనిఫెస్టోలో పెట్టడమే ఇందుకు నిదర్శనం అని అన్నారు. రాష్ట్రంలో ప్రాంతీయ వాదానికి బహిరంగంగా లైసెన్స్ ఇవ్వటమే అన్నారు. సమైక్య రాష్ట్రాన్ని విభజించేందుకు కూడా ముఖ్యమంత్రి జగన్ వెనుకాడటం లేదన్నారు. అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు అక్షయపాత్ర, ఆర్థిక సంపద అని, దానిని వైఎస్ వివేకానంద రెడ్డిని గొడ్డలివేటుతో నరికినట్లు నరకొచ్చు అని ముఖ్యమంత్రి భావిస్తున్నానన్నారు. న్యాయస్థానాలు అమరావతి ఒక్కటే రాజధాని అని గడ్డి పెట్టినా,ఈ ముఖ్యమంత్రి బుద్ధి మారటం లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి సర్కారును గద్దె దింపకపోతే, రాష్ట్ర భవిష్యత్తుకు, మనుగడకు మార్గం ఉండబోదని హెచ్చరించారు. మహిళా జెఎసి నాయకురాలు రాయపాటి శైలజ మాట్లాడుతూ

పిచ్చోడి చేతిలో రాయిలా వైకాపా ఐదేళ్ళ పాలన సాగిందన్నారు. 1600 రోజుల ఉద్యమం చేసినా, ముఖ్యమంత్రి తాను పట్టిన మూడు రాజధానుల కుందేటికి మూడే కాళ్లు అన్నట్టుగా పగకు, ప్రతీకారానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రాబోవు ఎన్నికల్లో అమరావతి రక్షించుకునేందుకు ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకొని, వైకాపాన్ని సాగనంపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళా రైతు కొమ్మినేని వరలక్ష్మి మాట్లాడుతూ రాజధాని ఉద్యమంలో 300 పైగా రైతులు అసువులుబాసారని, పండు వెన్నెల లాంటి అమరావతిని చీకట్ల అడవిని చేశారన్నారు. చట్టాలు, శాసనాలు ద్వారా ఏర్పడిన అమరావతిని జగన్మోహన్ రెడ్డి కదిలించ లేరన్నారు. న్యాయస్థానాలు తమకు అండగా ఉన్నాయని, ఐదేళ్లపాటు ఊవిళ్ళు ఊరినా ఆయన విశాఖపట్నం పోలేకపోయారన్నారు. వెలగపూడి రైతు కంచర్ల గాంధీ మాట్లాడుతూ వైకాపా అభ్యర్థులు అమరావతిపై ఇప్పటికీ అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని, రాబోయే కాలంలో వారికి తగిన దేహ శుద్ధి చెస్తామన్నారు. అమరావతి ఒకరి జాగిరు కాదని, ఆల్లి బిల్లు కంపెనీలు అంతకంటే కాదని రైతుల అమరావతిని ఎవరు కదిలించ లేరన్నారు. న్యాయస్థానాలు తమకు అండగాత్యాగాలతో, శాసనాలు, చట్టాలతో ఏర్పడిన ప్రజా రాజధాని అన్నారు.అమరావతిని ధ్వంసం చేస్తే, ఏ ప్రభుత్వానికి మనుగడ ఉండబోదని తెల్చి చెప్పారు. అమరావతికి రాబోవు చీకట్లు పోయి, వెలుగులు వస్తాయి అని ఆకాంక్షించారు. విలేకరుల సమావేశంలో రెల్లి సంక్షేమ సంఘం నాయకులు శిరంశెట్టి నాగేందర్‌రావు, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు సున్నపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మొవ్వలో పూర్తయిన 'హోమ్ ఓటింగ్'

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలో శుక్రవారం ప్రారంభమైన హోమ్ ఓటింగ్ ప్రక్రియ శనివారంతో ముగిసింది. హోం ఓటింగ్ పోలింగ్ అధికారి కె ఎస్ డి రాజు, మైక్రో అబ్జర్వర్ పరశు రామయ్యలు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయా పోలింగ్ కేంద్రాల అధికారులు, రాజకీయ పార్టీల మండల స్థాయి ఏజెంట్లు, పాల్గొన్న ఈ ఓటింగ్ కార్యక్రమాన్ని పోలీసు బందోబస్తుతో నిర్వహించారు. ఎన్నికల సంఘం 85 ప్లస్ వయసు గల వారికి, దివ్యాంగులు, పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేయలేని స్థితిలో ఉన్నవారికి తొలిసారిగా కల్పించిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సీక్రెసీ ఆఫ్ ఓటింగ్ నడుమ నిర్వహించారు. ఈ హోమ్ ఓటింగ్ కార్యక్రమం అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు ఓటర్ల కుటుంబ సభ్యుల సహకారంతో కొనసాగించారు. కూచిపూడిలో అలాగే ఆత్మకూరి వరలక్ష్మి, పువ్వుల నాగేశ్వరమ్మ, దుండుగుంట రోశమ్మ (93)ల నుంచి ఎన్నికల నిబంధనల మేరకు ఓటర్ డిక్లరేషన్ తీసుకుని బ్యాలెట్ నెంబరు, ఓటర్ సీరియల్ నెంబరు వేసి ఓటర్ వేలిముద్రలు తీసుకొన్నారు. మొవ్వలో 18, పెదసనగల్లులో 7, కూచిపూడిలో 4, చినముత్తేవి, మంత్రి పాలెంలలో మూడేసి చొప్పున, పెదపూడి, కాజ, అవురుపూడి, కోసూరులలో రెండేసి చొప్పున, గూడపాడు, అయ్యంకి, పద్ద రాయుడుతోట, భట్ల పెనుమర్రులలో ఒక్కొక్కటి చొప్పున హోం ఓటింగ్ ప్రక్రియలు నిర్వహించారు. కూచిపూడిలో పోలింగ్ అధికారులకు బిఎల్ఓలు పి ఉమా మహేశ్వరరావు, ఎం ఖాసిం, అప్పికట్ల రామ్ ఫణీంద్ర సహకరించగా రాజకీయ పార్టీల మండల ఏజెంట్లు అయిన మందా శ్రీనివాసరెడ్డి (వైయస్సార్సీపి), మండవ బుజ్జి కోటేశ్వరరావు (తెలుగుదేశం) పాల్గొని పర్యవేక్షించారు. కాగా కూచిపూడిలో ఒక ఓటర్ మరణించగా, పెదసనగల్లు, మొవ్వలలో ఒక్కొక్క ఓటరు అందుబాటులో లేరు.

హెర్నియాపై చేపట్టిన వర్క్ షాప్ విజయవంతం

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్ : మణిపాల్ హాస్పిటల్స్, అసోసియేషన్ ఆఫ్ వరల్డ్-రెనోవ్డ్ సర్జన్స్ కన్సార్టియం భాగస్వామ్యంతో మే 3, 4 తేదీల్లో విజయవాడలోని హోటల్ తాజ్ వివంతాలో రెండు రోజుల వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది. ఈ వర్క్‌షాప్ ముఖ్యంగా హెర్నియా రిపేర్ సర్జరీలకు సంబంధించి తాజా పురోగతులను అన్వేషించడానికి అంకితం చేయబడింది. హెర్నియాకు సంబంధించి వైద్య రంగంలో తమ నైపుణ్యాన్ని మరింతగా పెంపొందించుకోవడానికి ఆసక్తి ఉన్న వైద్య నిపుణులు, మరి ఎంతోమంది ఔత్సాహికులు ఈ వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. మణిపాల్ హాస్పిటల్స్‌లోని రోబోటిక్ సర్జన్ డాక్టర్ సురేంద్ర జాస్తి ఈ వర్క్‌షాప్ విజయవంతం అయినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రెండు రోజుల పాటు జరిగిన ఈ వర్క్‌షాప్‌లో విజయవంతం అయ్యింది. ఈ వర్క్‌షాప్‌లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రమే కాకుండా దేశ నలుమూలల నుంచి సుమారు 200 మంది వైద్య నిపుణులు పాల్గొన్నారు. అంతేగాకుండా ఈ వర్కషాప్‌లో 23 మంది ఫ్యాకల్టీ కూడా భాగమయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దాదాపు 18 లైవ్ ఆపరేషన్లు (ఓపెన్, లాపరోస్కోపిక్, మరియు రోబోటిక్) జరిగాయి. గౌరవనీయులైన అధ్యాపకులచే అనేక ప్రెజెంటేషన్‌లు ఇవ్వడం జరిగింది. వైద్య రంగంలో కేవలం సాంకేతిక నైపుణ్యాలను అందించడంలోనే కాదు, వినూత్న వైద్య విధానాలను తీసుకురావడంలో మణపాల్ హాస్పిటల్ విజయవాడ ముందవరసలో ఉంటుందని అన్నారు. మణిపాల్ హాస్పిటల్స్ క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి ఈ వర్కషాప్ ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనే వారికి హెర్నియా శస్త్రచికిత్సలో తాజా ఆవిష్కరణలను ప్రత్యక్షంగా చూసేందుకు అవకాశం వచ్చింది. దేశ వ్యాప్తంగా వైద్యరంగంలో ప్రముఖులైన వారిని కలిసి ఆలోచనలను పంచుకునేందుకు ఈ వర్క్ షాప్ వేదిక అయ్యింది. వర్క్‌షాప్ విజయం అయినందుకు చాలా సంతోషంగా ఉంది. వైద్య విద్య, ఆవిష్కరణలను రంగానికి పరిచయం చేయడంలో మణిపాల్ హాస్పిటల్స్ అంకితభావంతో పని చేస్తుందని" పేర్కొన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా, మరియు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ వంటి సంఘాల సహకారంతో ఈ వర్క్‌షాప్ విజయవంతం అయ్యింది. ఈ వర్క్ షాప్ దేశ వ్యాప్తంగా ఉన్న అనేక మంది వైద్య విద్యను అభ్యసించే వారికి ఆదర్శంగా నిలిచింది.

వర్క్‌షాప్ అద్భుతమైన విజయం మణిపాల్ హాస్పిటల్స్ ఆరోగ్య సంరక్షణలో నిరంతర అభ్యాసం మరియు ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించడంలో నిబద్ధతను నొక్కి చెబుతుంది. రెండు సంస్థలు భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని ఇన్నర్వేటివ్ సెషన్‌లను నిర్వహించాలని ఎదురు చూస్తున్నాయి. రోగుల సంరక్షణను మెరుగుపరచడం కోసం వైద్య విద్య మరియు ఆవిష్కరణలను అభివృద్ధి చేయడంలో లక్ష్యానికి కట్టుబడి ఉన్నాయి.

ఆకట్టుకుంటున్న ఛార్మినార్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట: నగరంలోని బబ్బూరి గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన చార్మినార్ ఎగ్జిబిషన్‌ను ప్రముఖ వ్యాపారవేత్త బబ్బూరి భూపాల్ లాంఛనంగా ప్రారంభించారు. చార్మినార్ ముఖద్వారంతో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. తమిళనాడుకు చెందిన కళాకారులు సుమారు 400 మంది 50 రోజుల పాటు శ్రమించి ఛార్మినార్ సమూనాను అందంగా తీర్చిదిద్దారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటైయిన్, సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగేందుకు సందర్శకులు ఆసక్తి చూపారు. ఆటవిడుపు కోసం జైంట్ విల్, మేరి కొలంబస్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్, ఇండియన్ టొరాటోరా, ఇటాలియన్ ఐటమ్స్ వంటి ప్రత్యేకమైన ఆట వస్తువులు ఉన్నాయి.

మహిళల కోసం బెంగాలీ కాటన్, శారీస్, లక్నో సారీస్, నైటీస్, కాస్మోటిక్, గాజులు అనేకమైన ఆటోబొమ్మలు, హ్యాండ్లూమ్స్ మరియు హ్యాండ్ క్రాఫ్ట్ స్టాల్స్, అనేక రకాల ఫుడ్ స్టాల్స్ ఎగ్జిబిషన్లో అందుబాటులో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు పోతుల కృష్ణ అయ్యప్ప మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలిపారు.

చారిత్రాత్మకమైన చార్మినార్‌ను చూసేందుకు హైదరాబాద్ వెళ్లకుండా విజయవాడ బబ్బూరి గ్రౌండ్‌లో ఆ నమూనాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విజయవాడ నగర ప్రజలు ఈ ఎగ్జిబిషన్ ను సందర్శించాలని ఆయన కోరారు.

తదనంతరం ప్రముఖ పారిశ్రామికవేత్త బబ్బూరి భూపాల్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో సందర్శకుల కోసం చార్మినార్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. హైదరాబాద్ లో చార్మినార్ ఏ తరహాలో ఉంటుందో అదే తరహాలో ఇక్కడ ఏర్పాటు చేసిన చార్మినార్ నమూనా విశేషంగా ఆకట్టుకుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

రూ. 10 వేల కోట్ల అమ్మకాలను లక్ష్యంగా పెట్టుకున్న శామ్‌సంగ్

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, ఏఐ టెలివిజన్‌ల 2024 శ్రేణిని ప్రారంభించడం ద్వారా భారతదేశంలో తన టెలివిజన్ వ్యాపారం కోసం రూ.10 వేల కోట్ల విక్రయాల మైలురాయిని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, భారతదేశంలో ఇప్పటివరకు ఏ టెలివిజన్ బ్రాండ్ ఈ ముఖ్యమైన మైలురాయిని సాధించలేదు. ఈ ఏడాది భారతదేశంలో మా టీవీ వ్యాపారం ద్వారా రూ. 10వేల కోట్ల ఆదాయంలో మైలురాయిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, నియో క్యూఎల్‌ఈడీ 8కె ఏఐ టీవీలు లైఫ్‌లైక్ పిక్చర్ క్వాలిటీ, ప్రీమియం ఆడియోతో లీనమయ్యే వీక్షణ అనుభవాన్ని వాగ్దానం చేస్తాయని శామ్‌సంగ్ ఇండియా విజువల్ డిస్‌ప్లే బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మోహన్‌దీప్ సింగ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

6 నుండి జీ తెలుగులో
జానకి రామయ్యగారి మనవరాలు

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట: ఆప్యాయత అనురాగాల మధ్య సాగే అందమైన ప్రేమ కథతో రూపొందుతున్న సీరియల్ జానకి రామయ్య గారి మనవరాలు ఈనెల 6 నుంచి జీ తెలుగులో ప్రసారం కానున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. జానకి రామయ్యగారి మనవరాలు సీరియల్ కథ తరతరాల నుంచి వస్తున్న మిఠాయి వ్యాపారం చేస్తున్న ఉత్తమ్ (రాజీవ్) చుట్టూ తిరుగుతుందన్నారు. కుటుంబం, ప్రేమ మధ్య సాగే ఆసక్తికర కథాంశంతో సాగే జానకి రామయ్యగారి మనవరాలు జీ తెలుగు వీక్షకులను అలరించేందుకు సిద్ధమైందన్నారు. ఈ సీరియల్లో రారాజీవ్, సంగీత ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ఫాతిమా బాబు, రాజశేఖర్, అర్చన, జాకీ, కల్యాణ్ ప్రసాద్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారన్నారు. ప్రతిభావంతులైన నటీనటులు, అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే జానకి రామయ్యగారి మనవరాలు సీరియల్ మీరూ తప్పక చూడాలన్నారు. ఈ సీరియల్ సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారమవుతుందని వివరించారు.

అమెజాన్ గ్రేట్ సమ్మర్ సేల్

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట: అమెజాన్ గ్రేట్ సమ్మర్ సేల్ను తమ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. స్మార్ట్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ & బ్యూటీ ఎసన్షియల్స్, కిరాణా సరుకులు, హోమ్ కిచెన్, ఉపకరణాలు, నిత్యావసరాలు ఇంకా ఎన్నో వాటితో సహా శ్రేణుల్లో గొప్ప ఆఫర్స్ డీల్స్‌తో ప్రతి ఒక్కరి కోసం అమెజాన్ గ్రేట్ సమ్మర్ సేల్ నిర్వహిస్తోందన్నారు. భద్రతా ఉత్పత్తులు, విద్యుత్తు సాధనాలు, ఫర్నిచర్, స్టేషనరీ ఉత్పత్తుల వంటి కాటగిరీస్ నుండి 10,000ం ఉత్పత్తులపై వ్యాపార-ప్రత్యేక డీల్స్ ను బిజినెస్ కస్టమర్స్ పొందవచ్చున్నారు. అమెజాన్ గ్రేట్ సమ్మర్ సేల్ సమయంలో కస్టమర్స్ రూ.5,000 వరకు రివార్డ్ గెలుపొందే అవకాశం కూడా పొందవచ్చన్నారు. ఆఫర్స్ పొందడానికి క్యాష్ బాక్ సంపాదించడానికి అందరూ చేయవలసినదల్లా షాపింగ్ చేయడం, బిల్స్ చెల్లించడం, ఫోన్స్ రీఛార్జ్ చేయడం, అమెజాన్ ఇన్ పై అమేజాన్ పే ని వినియోగించి డబ్బు చేర్చడం లేదా పంపించడం చేయాలన్నారు.

లైఫ్‌స్టైల్ పికప్ మోడల్‌లను విడుదల చేసిన ఇసుజు మోటర్స్ ఇండియా

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): శక్తివంతమైన, ఔత్సాహిక భారతీయ వినియోగదారులకు, జీవనశైలి స్ఫూర్తిని పెంచేందుకు ఆకర్షణీయమైన ఉత్పత్తి శ్రేణిని అందించే ప్రయత్నంలో, ఇసుజు తన సుసంపన్నమైన వ్యక్తిగత ప్యాసింజర్ పికప్‌లను పరిచయం చేసింది. భారతదేశంలో మార్గదర్శకంగా ఉన్న జీవనశైలి పిక్-అప్ విభాగంలో ట్రెండ్‌ను సెట్ చేయడానికి ఇసుజు నిబద్ధతను నేటి ఆవిష్కరణ వెల్లడిస్తుంది. సరికొత్త వి-క్రాస్ టాప్ వేరియంట్ లు ఎక్స్‌టెరియర్ల పరంగా సొగసైనప్పటికీ ఇంకా క్లాస్సి ఎలిమెంట్‌లను కలిగి ఉండి, ఆకర్షణీయతను పెంచుతాయి.

ముదురు బూడిద రంగులో స్టైలింగ్ అంశాలు ఫినిషింగ్ కలిగి ఉండటంతో ఈ కాలాతీత ఆకర్షణ సాధించబడింది. ఇవి సూక్ష్మమైనప్పటికీ విజువల్ డైనమిజమ్‌ని, వైవిధ్యమైన రోడ్ ఉనికిని కలిగి ఉండటం చేత ఈ వాహనాలు మరింత దూకుడుగా కనిపించినప్పటికీ ఇంకా స్పోర్టీగా ఉంటాయి. దజనుకు పైగా సాహసోపేత స్టైలింగ్ ఎలిమెంట్‌లను కలిగి ఉండటంతో, 'సైబోర్గ్ ఓర్కా' స్ఫూర్తితో తీర్చిదిద్దబడిన వాహనం యొక్క అసలు డిజైన్‌కు, ఒక ప్రత్యేక క్యారెక్టర్ ను జోడిస్తుంది.